# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

శనివారం | 08 నవంబరు, 2025 | పేజీలు : 08


## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 150 ఏళ్ల సంబరాలు



2 లో



# పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

### ములుగు కలెక్టర్ దివాకర టిఎస్

**ప్రజాపక్షం/ములుగు:**శ్రీ సమ్మక్క సారలమ్మ దేవాలయం పునర్నిర్మాణ పనులను మాస్టర్ ప్లాన్ ప్రకారం సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆదేశించారు. శుక్రవారం ఎస్ఎస్ తాడ్వాయి మండలంలోని శ్రీ సమ్మక్క సారలమ్మ దేవాలయం పునర్నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రతి పని వివరాలను ఎన్ని రోజులలో పూర్తి చేస్తారని, ఇంజనీర్ అధికారులను, కాంట్రాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. ప్రాకార మండపం, గద్దెల ఆవరణలో జరుగుతున్న పనులన్ని పూర్తి స్థాయిలో నాణ్యతా ప్రమాణాలు పాటించి సకాలంలో పూర్తి చేయాలని ఆయన సూచించారు. మేడారం చేరుకున్న రాత్రి కట్టడాలకు సంబంధించిన రాళ్ల కలెక్టర్ పరిశీలించారు. పనుల్లో వేగం పెంచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈఓ వీరస్వామి, ఐటిడిఏ ఏపిఓ వసంతరావు, ఆర్అండ్‌బి, పిఆర్, ఆర్‌డబ్ల్యూఎస్, ట్రైబల్ వెల్ఫేర్ ఇంజనీరింగ్ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలోనే
# నాణ్యమైన వైద్యం



### వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదాదేవి

**ప్రజాపక్షం /వర్ధన్నపేట:** ప్రభుత్వ ఆసుపత్రిలోనే నాణ్యమైన వైద్యం అందుతుందని ఈ విషయాన్ని ప్రజలు గమనించి ప్రభుత్వం అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. శుక్రవారం ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ రోగులకు అందిస్తున్న సేవలపై అరా తీశారు. వైద్యులు సమయాపాలన పాటించి నాణ్యంమైన వైద్యం అందిచే విదంగా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాహాసీల్దార్ విజయ్ సాగర్, డిఎంహెచ్వో సాంబయ్య,డిసిహెచ్ రామ్ మూర్తి, హాస్పట్ సూపరింటేంట్ డాక్టర్ నరసింహా స్వామి, ఆర్ ఎంఓ డాక్టర్ భరత్ తదితరులు ఉన్నారు.



# ప్రతీ పౌరుడికి న్యాయసేవలు

### ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.ఆర్. దిలీప్ కుమార్ నాయక్
### ఘనంగా జాతీయ న్యాయ సేవల దినోత్సవం

**ప్రజాపక్షం/భూపాలపల్లి :**మనుషులు కలసి మెలసి జీవించడానికే చట్టాలు ఏర్పడ్డాయని, ఎప్పుడైతే ఇద్దరి మధ్య వివాదం తలెత్తుతుందో అప్పుడు వారిని చక్కదిద్దడానికి చట్టం పనిచేయడం ప్రారంభిస్తుందని ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్ఆర్ దిలీప్ కుమార్ నాయక్ అన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లా కోర్టు ప్రాంగణంలో జాతీయ న్యాయసేవల దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి అతిథిగా హాజరైన జడ్జి మాట్లాడుతూ, చట్టాలను వినియోగించుకోవడం తో పాటు పౌరుల బాధ్యతలను తెలిసుకొని మెలగాలని సూచించారు. న్యాయ సహాయం అనేది ముందుకు నడిపించే విధంగా ఉండాలని, సామజిక స్పృహ కలిగి వున్నప్పుడే అది సాధ్యం అవుతుందని తెలిపారు. కేసులు, వివాదాలు లేని సమాజ నిర్మాణం కోసమే న్యాయసేవాధికార సంస్థ పనిచేస్తుందని, లక్ష్యం నెరవేరినప్పుడు గొప్ప సమాజం ఏర్పడుతుందని జడ్జి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ ప్లీడర్ బోట్ల సుధాకర్, అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు వి.శ్రీనివాస చారి, ప్రధాన కార్యదర్శి వి.శ్రావణ్ రావు, చీఫ్, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫన్స్ కౌన్సెల్స్ పి.శ్రీనివాస్, కే.అక్షయ, న్యాయవాదులు మంగళపల్లి రాజ్ కుమార్, కే.అఖిల, పారా లీగల్ వాలంటీర్లు, కోర్టు సిబ్బంది, న్యాయసేవాధికార సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లో
# వందేమాతర గేయం

### పాల్గొన్న జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, జిల్లా అధికారులు

**ప్రజాపక్షం/హనుమకొండ :** బంకించంద్ర ఛటర్జీ దేశభక్తి గీతం వందేమాతరం రచించి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో శుక్రవారం వందేమాతరం గీతాలాపన చేశారు. కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ , జిల్లా రెవెన్యూ అధికారి వై వి గణేష్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ రోహిత్ నేత, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని దేశభక్తి గీతం వందేమాతరం గీతాన్ని ఆలపించారు. దేశ స్వాతంత్రోద్యమంలో దేశవాసులందరికీ స్ఫూర్తిని నింపిన బంకించంద్ర ఛటర్జీ రచించిన వందేమాతరం గీతం శుక్రవారంతో 150 ఏళ్లు పూర్తిచేసుకుంది. కేంద్ర ప్రభుత్వం వందేమాతరం 150ఏళ్ల ఉత్సవాన్ని నిర్వహించాలని నిర్ణయించడంతో హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో వందేమాతరం గీతాలాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులు పాల్గొని వందేమాతరం గేయాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ మేన శ్రీను, సిపిఓ సత్యనారాయణ రెడ్డి, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి మహమ్మద్ గౌస్ హైదర్, ఇతర శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# 9న జిఎంపిఎస్ వరంగల్ జిల్లా 3వ మహాసభలు

### జిఎంపిఎస్ రాష్ట్ర సహా కార్యదర్శి అశోక్



**ప్రజాపక్షం / నర్సంపేట :** ఈనెల 9న నర్సంపేట పట్టనం లో పద్మశాలి ఫంక్షన్ హాల్లో జరుగు గొర్రెలు, మేకల పెంపకందార్ల సంఘం వరంగల్ జిల్లా మూడో మహాసభ జయప్రదం చేయాలని తెలంగాణ గొర్రెలు మేకల పెంపకందార్ల సంఘం (జిఎంపిఎస్) సహాయ కార్యదర్శి బొల్లం అశోక్ గొల్లకురుమలకు పిలుపునిచ్చారు. శుక్రవారం రోజున వరంగల్ జిల్లా నర్సంపేట మండలం మహేశ్వరం గ్రామంలో జిఎంపిఎస్ వరంగల్ జిల్లా మూడవ మహాసభల కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గొల్లకురుమల సమస్యల పరిష్కరణకై ఐక్యంగా పోరాటాలు నిర్వహించాలని, ఎన్నికల్లో గొల్లకురుమలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వృత్తి రీత్యా గొల్లకురుమలు మూగజీవాల మేపుటకు వెళ్ళినప్పుడు విష పురుగుల వల్ల, వివిధ రూపాల్లో చనిపోతున్నారని, చనిపోయిన గొర్రెల కాపరుల కుటుంబానికి పదిలక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, ఖాళీగా ఉన్న వెటర్నరీ పోస్టులను భర్తీ చేసి, మూగజీవాలకు ఎల్లవేళలా వైద్యం అందుబాటులో ఉండే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. గొర్రెల పెంపకం దారుల సహకార సంఘాల ఎన్నికలు నిర్వహించాలని, ప్రతి గ్రామంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ప్రభుత్వం నిధులు కేటాయించాలని, తదితర సమస్యల పరిష్కారానికి వరంగల్ జిల్లా మూడవ మహాసభలో చర్చించి భవిష్యత్తు పోరాటాలకు సిద్ధమవుతామన్నారు. ఈ మహాసభ జయప్రదంకై గొల్లకురుమలు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పరికి మధుకర్, జిల్లా కమిటీ సభ్యులు బోయిని నాగరాజు, జక్కుల మల్లేష్, మండల నాయకులు నానబోయిన సుమన్, బూస రాజు, జున్ను సాంబరాజు, నూకల సదానందం, బోళ్ల ప్రభాకర్, జక్కుల రాజయ్య, కావటి రవి, కావటి రాకేష్, నరేందర్, మొగిలి, కుమారస్వామి, శ్రీను, సాంబయ్య,లింగయ్య, మల్లయ్య, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ



**ప్రజాపక్షం/ తొర్రూరు :** మండలంలోని నాంచారి మడూరు గ్రామానికి చెందిన తాడూరు లక్ష్మి ఇటీవల గ్రానైట్ లారీ ఢీకొట్టిన ఘటనలో మృతి చెందగా ఆమె కుటుంబ సభ్యులను తొర్రూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుంచు సంతోశ్, అనుమాండ్ల దేవేందర్‌రెడ్డి, మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మేరుగు మల్లేశంగౌడ్, అనుమాండ్ల రాంరెడ్డిలు పరామర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 150 ఏళ్ల సంబరాలు

**ప్రజాపక్షం/ తొర్రూరు :** లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు అధ్యక్షులు డాక్టర్ సూర్నం రామనర్సయ్య ఆధ్వర్యంలో శుక్రవారం దేశ ప్రధానమంత్రి మోదీ ఆదేశాల మేరకు వందేమాతరం 150ఏళ్ల సందర్భంగా లయన్స్ క్లబ్ ప్రతినిధులు వందేమాతరం గీతం ఆలపించి సంబరాలను నిర్వహించారు. తొర్రూరు పట్టణ కేంద్రానికి చెందిన ఎనగందుల సోమనారాయణ ఇటీవల మృతి చెందడంతో ఆయన కుటుంబానికి డాక్టర్ కిరణ్‌కుమార్ ఒక క్వింటా బియ్యం, తమ్మెర విశ్వేశ్వర్‌రావు యాబై కిలోల బియ్యాన్ని అందజేశారు. అనంతరం ఐదవ బోర్డు సమావేశాన్ని నిర్వహించి క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పీడీజీ తమ్మెర లక్ష్మి నర్సింహారావు మాట్లాడుతూ వందేమాతరం అంటే మాతృభూమిని తల్లిగా భావించి ఆమెను గౌరవించే భావనను వ్యక్తపరుస్తుందన్నారు. ఈ గీతం భారత స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రజలను ఉత్తేజపర్చేందుకు ఉపయోగపడిందన్నారు. ఈ కార్యక్రమంలో పీడీజీ డాక్టర్ కె.రాజేందర్ రెడ్డి, కో ఆర్డినేటర్ వెంకట్‌రెడ్డి, డాక్టర్ కిరణ్‌కుమార్; వెంకటేశ్వర్లు, గంజి విజయపాల్‌రెడ్డి, తమ్మెర వీరభద్రరావు, గోపాల్, ప్రభాకర్, వెంకటేశ్వర్లు, సురేశ్, నవీన్‌కుమార్, ముడుపు రవీందర్‌రెడ్డి, వజినపల్లి శ్రీనివాస్, బోనగిరి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## హాలో మాల.. చలో ఢిల్లీ సభ విజయవంతం చేయండి

### జాతీయ మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు రాము కుమార్

**ప్రజా పక్షం/రాయపర్తి:** ఈనెల 26న హాలో మాల.. చలో ఢిల్లీ రాజ్యాంగ హక్కుల సాధన సభ విజయవంతం చేయాలని జాతీయ మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు రాము కుమార్, పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌ఛార్జి రాకేష్ ఎనమాల అన్నారు. రాయపర్తిలో మాల మహానాడు కేశవపురం గ్రామంలో మండలాధ్యక్షుడు సింహాద్రి ఉబ్బని అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. రాజ్యాంగ స్ఫూర్తికి విఘాతం కలిగించేలా మతోన్మాద సంస్థల మనువాద, ఎజెండాకు పాలకులు తమకు అనుకూలంగా రాజ్యాంగాన్ని మార్చుకోవాలనే లక్ష్యంతో భారత రాజ్యాంగంపై వివిధ రూపాల్లో దాడి చేస్తున్నారన్నారు. రాజ్యాంగాన్ని సనాతనం పేరుతో మార్చాలని కుట్రలు చేస్తున్నారని, దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయిపై సనాతనం పేరుతో షూ విసిరేయాలని ప్రత్నించాడు. ఈ ఘటన మరువకముందే హర్యానా ఐపీఎస్ ఆఫీసర్ పురన్‌ను కులం పేరుతో వేధించి తన మృతికి కారణమయ్యారు. అలాంటి వారిని శిక్షించాలన్నారు. పార్లమెంటుకు అంబేద్కర్ పేరు పెట్టాలని, జాతీయ స్థాయిలో మాల, మహర్, అనుబంధ కులాల సర్వోముఖాభివృద్ధికి ప్రత్యేక కమిషన్ ఏర్పాటుచేయాలన్నారు. ప్రయివేటు రంగంలో రిజర్వేషన్ల చట్టం తీసుకరావాలన్నారు. ఎస్సీ రిజర్వేషన్ 20 శాతానికి పెంచాలన్నారు. దళితులపై దాడులను అరికట్టి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పకడ్బంధీగా అమలుచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు ఉబ్బని నర్సింహ, మద్దెల కొమురయ్య, చీపురు సారయ్య, ఉబ్బని ప్రసాద్, చీపురు ఆగమల్లు, చెదలు బిక్షపతి, గోనె సురేందర్, మద్దెల శ్రీను, గునిగంటి నాగయ్య, చీపురు జంపయ్య, సాయి తదితరులు పాల్గొన్నారు.

## శారీరక వ్యాయామంపై ప్రతీ ఒక్కరూ దృష్టి పెట్టాలి



**ప్రజాపక్షం/ తొర్రూరు :** శారీరక వ్యాయామంపై ప్రతీ ఒక్కరూ దృష్టి పెట్టాలని తొర్రూరు ఎస్ఐ ఉపేందర్ అన్నారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన సాయిరాం హైటెక్ మల్టీమెన్ ఉమెన్ జిమ్ సెంటర్‌ను ఎస్ఐ ఉపేందర్ ప్రారంభించి జిమ్ నిర్వాహకుడు రావుల వెంకట్ యువకులతో కలిసి ఎస్ఐ జిమ్ సాధన చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఆరోగ్యకర జీవనానికి జిమ్ సాధన ఎంతో దోహదపడుతుందన్నారు. జీమ్ సాధన్ సందర్భంగా నియమాలు పాటిస్తూ జిమ్ సాధన చేయాలన్నారు. తొర్రూరులో ఇలాంటి జిమ్ సెంటర్‌ను ఏర్పాటు చేయండం పట్ల రావుల వెంకట్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో నెల్లికుదురు ఎస్ఐ రమేశ్‌బాబు, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు, మాజీ సర్పంచ్ పెదగాని సోమయ డాక్టర్ నరేశ్, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ మహేశ్, రావుల రాములు, ఎనమాల రాకేశ్, షామిద్, ఉమర్, ప్రశాంత్, కల్యాణ్, పాషా, భాస్కరాచారి, మధు, చరణ్, తదితరులు పాల్గొన్నారు.

# అంతా అతనిదే..!

### చెప్పింది వింటే సరే.. లేకపోతే అదనపు బాధ్యతలు

**ప్రజాపక్షం/ చెన్నారావుపేట :** మండల ప్రజా పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ఓ అధికారి అతనిదే అంతా పెత్తనం చేస్తున్నాడనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇదే కార్యాలయంలో ఎనిమిది మంది సిబ్బంది తో పాటు ముప్పై గ్రామ పంచాయతీల కార్యదర్శులు విధులు నిర్వహిస్తున్నారు. ప్రధానంగా ఓ అధికారి మాత్రం తను చెప్పింది చేయాలి.. లేకపోతే ఏదో ఒక కారణం లేక ఏదో రకంగా ఇబ్బంది పెట్టడమే కాకుండ అదనపు బాధ్యతలు తీసుకోవాలని ఇబ్బంది పెట్టిస్తున్నాడనే తోటి ఉద్యోగస్తులే ఆరోపిస్తున్నారు. ముప్పై గ్రామపంచాయతీలకు కేవలం ఇరవై మంది కార్యదర్శులు విధులు నిర్వహిస్తున్నారు. మిగిలిన పది గ్రామపంచాయతీలకు అదనపు బాధ్యతలు అప్పజెప్పడం విషయంలో మాత్రం కార్యదర్శులకు ముప్పు తిప్పలు పెట్టిస్తున్నాడని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అతను చెప్పింది చెయ్యకపోతే వెంటనే పై అధికారులకు చెడుగా చెప్పడమే కాకుండ ఒక్కొక్కరు రెండు జిపిలకు చేసిన మరో జిపి కి పని చేయాలని ఒత్తిడి తీసుకోవస్తాడని తమ తోటి ఉద్యోగస్తులే ఆరోపిస్తున్నారు. అతని దగ్గర ఏ ఫైలు పెట్టిన నెలల కొద్ది తిప్పించుకుంటున్నాడని పలువురు సిబ్బంది గుసగుసలాడుతున్నారు. ఏది ఏమైనా అధికారి ఒత్తిడి నుండి తప్పించేలా చూడాలని లేనిపక్షంలో అతను పెట్టే ఇబ్బందులు బహిర్గతం చేస్తామని హెచ్చరిస్తున్నారు.

## గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలి: ఎంపిడిఒ

**ప్రజాపక్షం/పాలకుర్తి:** గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలని ఎంపీడీవో వేదవతి అన్నారు. గ్రామంలో పైలట్ ప్రాజెక్ట కింద నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పురోగతిని ఎంపీడీవో వర్కల వేదవతి శుక్రవారం మండలంలోని తీగారం గ్రామాన్ని సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత, వీధి దీపాల ఏర్పాటు గురించి ఆరా తీశారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలలో వేగం పెంచాలని సూచించారు. గ్రామంలో 76 ఇందిరమ్మ ఇళ్లు మంజూరైతే అందులో 34 ఇళ్లకు ముగ్గులు పోసి నిర్మాణాలు చేపడుతున్నారు. వాటిలో స్లాబ్ లెవల్‌కు వచ్చిన 11 ఇళ్లకు రూ.4లక్షల చొప్పున బిల్లులు వచ్చాయని లబ్దిదారులు ఎంపీడీవోకు తెలిపారు. హౌసింగ్ ఏఈ రోహిత్, పంచాయితి కార్యదర్శి మహేష్ ఉన్నారు.

## వర్ధన్నపేట పోలీస్టేషన్‌లో వందే మాతరం గేయ ఆలాపన



**ప్రజాపక్షం /వర్ధన్నపేట:** వర్ధన్నపేట పోలీస్టేషన్‌లో వందే మాతరం గేయాన్ని ఎస్సై సాయి బాబు అద్వర్యంలో శుక్రవారం సిబ్బందితో కలిసి వందేమాతరం గేయం అలపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వందేమాతరం గేయం150 సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా దేశభక్తి పెంపోందిచే విదంగా జాతీయ గీతాన్న అలపించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్టేషన్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## మత్తుపదార్థాలపై అవగాహన కలిగి ఉండాలి :ఎస్ఐ కిషన్

**ప్రజాపక్షం / వేలేరు :** మత్తు పదార్థలపై ప్రతిఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ఎఎస్సై కిషన్ అన్నారు శుక్రవారం వేలేరు మండలంలోని గొల్లకిష్టంపల్లి శివారులోని కస్తూర్భాగాంధి బాలికల పాఠశాలలో పాఠశాల స్పెషల్ ఆఫీసర్ ఎ స్రవంతి ఆద్వర్యంలో జిల్లా ఎద్యుకేటర్ కమిటీ అధికారి తేజస్వీ,ఎఎస్సై కిషన్ ఈకార్యక్రమానికి ముఖ్యఅథిథిగా హాజరై మాట్లాడారు నేటి యువత ఆధునిక టెక్నాలజితో పరుగులు పెడుతున్నతరుణంలో మత్తుపదార్థాలకు బానిసై తమవిలువైన ప్రాణాలను పోగొట్టుకుంటున్నారు కనుక మత్తు పదార్థాలపై ప్రతిఒక్కరు అవగాహన కలిగిఉండాలని కోరారు కార్యక్రమంలో పాఠశాల స్పెషల్ ఆఫీసర్ స్రవంతి,ఎఎస్సై కిషన్,ఉపాధ్యాయులు,విధ్యార్థులు పాల్గొన్నారు.

## సైన్స్‌తోనే దేశం సమగ్రాభివృద్ధి

### మరిపెడ ఎస్ఐ కోటేశ్వరావు

**ప్రజాపక్షం /మరిపెడ:** సైన్స్‌తోనే సమగ్రాభివృద్ధి సాధ్యమని మరిపెడ ఎస్ఐ టి. కోటేశ్వరావు అన్నారు. జన విజ్ఞాన వేదిక ప్రతి ఏటా నిర్వహించే చెకుముకి సైన్స్ సంబరాలలో భాగంగా పాఠశాల స్థాయిలో నిర్వహించే చెకుముకి టాలెంట్ టెస్ట్ ప్రశ్న పత్రాలను శుక్రవారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరిపెడలో ఎస్సై టి. కోటేశ్వరరావు, పాఠశాల హెచ్‌ఎం, జెవివి గౌరవ అధ్యక్షులు ఇ. అనంత రావు, మండల అధ్యక్షులు బయగాని రామ్మోహన్ సంయుక్తంగా ఆవిష్కరించి పాఠశాల స్థాయి పోటీలను ప్రారంభించారు. ఈ సంధర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎస్సై కోటేశ్వరరావు ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ సైన్స్ తోనే సమగ్రాభివృద్ధి కలుగుతుందని, శాస్త్రీయ దృక్పథంను ప్రజలు అలవర్చుకోవాలని, మూఢ నమ్మకాలు, అంధ విశ్వాసాల నిర్మూలనకు ప్రజలందరు కృషి చేయాలని అన్నారు. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక ప్రజల లో చైతన్యం కల్గిస్తుందని, విజ్ఞాన శాస్త్ర ఫలితాలను అందరికి అందిస్తుందని అన్నారు. నిర్వహించిన చెకుముకి టాలెంట్ టెస్ట్ లో 8వ తరగతి నుండి ఎస్. అనూష, 9వ తరగతి నుండి వి. శ్రీ ఉదయ్ కిరణ్ 10వ తరగతి నుండి బి. స్వాతి మండల స్థాయి చెకుముకి పోటీలకు ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో జెవివి మండల ప్రధాన కార్యదర్శి అయినాల నవీన్ కుమార్, ఉపాధ్యక్షులు జనార్ధనాచారి, కన్వీనర్లు శ్రీశైలం, స్వప్న, సభ్యులు దేవుల, నెహ్రూ, ప్రకాష్, శౌరి, రమేష్ రెడ్డి, లెనిన్, ప్రసాదరావు, సారయ్య, జహేదా బేగం, బాబురావు, అనిత, మంజుశ్రీ, శంకర్ ,విద్యార్థులు పాల్గొన్నారు.

# గురుకులాల క్రీడాకారులు ముందంజలో ఉండాలి

## జోనల్ అధికారి దేవసేన



**ప్రజాపక్షం/ములుగు:** మన టిజిఎస్‌డబ్ల్యూఆర్‌ఎస్ గురుకులాల క్రీడాకారులు ప్రతిభ కనబరిచి ముందజలో ఉండాలని కాళేశ్వరం జోనల్ అధికారి దేవసేవ అన్నారు. జాకారంలో 11వ జోనల్ క్రీడలు రెండవ రోజు కొనసాగుతుండగా, ముఖ్య అతిధులుగా కాళేశ్వరం జోన్ జోనల్ అధికారి దేవసేన ములుగు జిల్లా ఇంటర్మీడిట్ విద్యాధికారి చంద్రకళ, సిఐ సురేష్, సబ్ ఇన్స్‌స్పెక్టర్ చంద్రశేఖర్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వందేమాతర గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా క్రీడాకారులందరూ ఉపాధ్యాయ బృందం వందేమాతర గీతాన్ని దాదాపు 1100 మంది పాడి ఆకర్షగా నిలిచారు. ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు మెమొంటో మెడల్ అందజేశారు. జా కారం గురకుల డాక్టర్ సిహెచ్ రాములు ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించి క్రీడాకారులకు మందులు పంపిణీ చేశారు. అండర్ 14 చెస్ విభాగంలో జైపూర్ ప్రథమ స్థానం కాసిపేట రెండవ స్థానం అండర్ 17 జైపూర్ ప్రథమ స్థానం కోటపల్లి రెండవ స్థానం అథ్లెటిక్స్ విభాగంలో 100 మీటర్స్ సాయి చరణ్ బెల్లంపల్లి ప్రథమ స్థానం కార్తీక్ సిర్పూర్ ద్వితీ య స్థానం అం డర్ 17 రంజిత్ ఏటూరునాగారం మొదటి స్థానం సాయి కుమార్ ఆసిఫాబాద్ రెండవ స్థానం లక్ష్మ ణ్ కాసిపేట మూడవ స్థానం, అండర్ 19 సాత్విక్ మంతని మొదటి స్థానం నటేష్ మంచిర్యాల రెండవ స్థానం, గౌతం ఆసిఫాబాద్ మూడవ స్థానం గెలుచుకున్నారు. 400 మీటర్స్ కార్తీక్ సిర్పూర్ మధు, కాస్పేట్ రాజు జాకారం ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు గెలుపొందారు. లాంగ్ జంప్‌లో అండర్ 14 మధు కాసిపేట మొదటి స్థానం కార్తీక్ సిర్పూర్ ద్వితీయ స్థానం రాజు తృతీయ స్థానం చరణ్ కాసిపేట రామ్‌చరణ్ పెద్దపల్లి తృతీయ స్థానం అండర్ 19 మొదటి స్థానం సాత్విక్ జైపూర్, ద్వితీయ స్థానం సాయి కిరణ్ ఆసిఫాబాద్ గెలుచుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశ్వర్లు, పిడి వెంకట్‌రెడ్డి, డిసిఓలు బిక్షపతి, జె యాదగిరి, స్టాఫ్ సెక్రటరీ యాదగిరి, వైస్ ప్రిన్సిపాల్ పిచ్చిరెడ్డి, ప్రభాకర్, సురేష్‌బాబు, శ్రీను, సుధాకర్, పిడి వెంకటరెడి పిఈటి చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు.

# వందేమాతర గేయం 150 ఏళ్ల సంస్మరణోత్సవం



**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** వందేమాతర గీతం 150ఏళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం సంస్మరణోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. మండలంలోని గట్లనర్సింగాపూర్ ప్రభుత్వ పాఠశాలలో జరిగిన వందేమాతర గేయం 150ఏళ్ల వేడుకలలో బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ పైడిపెల్లి పృథ్వీరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమానికి స్ఫూర్తినిచ్చి నేటికి జాతీయ ఐక్యతను చాటుతున్న వందేమాతర గీతం వేడుకలు వచ్చే ఏడాది నవంబర్ వరకు కొనసాగనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ కార్యదర్శి మధు, కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు పూర్ణచందర్, బిజెపి నాయకులు మొలుగు సంపత్, బోనగిరి రాంబాబు, పాపారావు, ఉదయ్, గ్రామ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనం నడిపిన వ్యక్తికి జైలుశిక్ష

**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** మద్యం సేవించి వాహనం నడిపిన వ్యక్తిని పోలీసులు కోర్టులో హాజరుపరుచగా రెండు రోజుల సాధారణ జైలు శిక్ష విధించారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ ఎస్ఐ రాజు శుక్రవారం కేసు వివరాలు వెల్లడించారు. మండలంలోని విశ్వనాథ కాలనీ గ్రామానికి చెందిన బొమ్మిశెట్టి సారయ్య మద్యం సేవించి వాహోనం నడిపాడు. మద్యం సేవించి బండి నడుపుతున్న అతనిపై పోలీసులు కేసు నమోదు చేసి కోర్డులో హాజరుపరిచారు. కాగా విచారించిన కోర్టు సారయ్యకు రెండు రోజుల సాధారణ జైలు శిక్ష విధించినట్లు తెలిపారు. ఎవరైనా మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తప్పవని ఈ సందర్భంగా ఎస్ఐ హెచ్చరించారు.

# 9న పద్మశాలీల కార్తీక మాస వనమహోత్సవం

## సంఘం హనుమకొండ జిల్లా అధ్యక్షుడు బచ్చు ఆనందం



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండల కేంద్రంలోని ఎర్రగట్టుగుట్ట శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో నిర్వహించే పద్మశాలి కుల బంధువుల కార్తీక మాస సామూహిక వనభోజన మహోత్సవాన్ని విజయవంతం చేయాలని, తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఆనందం, వన భోజన నిర్వహణ కమిటీ కన్వీనర్ గడ్డం భాస్కర్ సంయుక్తంగా పిలుపునిచ్చారు. ఎర్రగట్టు వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో వనభోజనం మహోత్సవ పోస్టర్లను ఆవిష్కరించి అనంతరం వారు మాట్లాడారు.ఈ నెల 9న నిర్వహించే జిల్లాలోని పద్మశాలి కుల బాంధవులు కార్తీక మాస వనభోజనం మహోత్సవానికి పెద్ద ఎత్తున తరలివచ్చి ఆహ్లాద వాతావరణం ఎంజాయ్ చేయాలన్నారు. స్నేహబంధం, కుల ఐక్యత, సంస్కృతి సాంప్రదాయాలను భవిష్యత్ తరాలకు తెలిపేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, ఉదయం 8:30 గంటలకు మార్కండేయ దేవునికి పూజలతో కార్యక్రమం ప్రారంభమై ఆట పాట, సాంస్కృతిక కార్యక్రమాలతో కార్యక్రమం కొనసాగుతుందని చెప్పారు. 10 గంటలకు పద్మశాలి కులస్తుల భారీ బైక్ ర్యాలీ ఎర్రగట్టుగుట్ట నుండి ఎర్రగట్టుగుట్ట సర్కిల్ వరకు. ఆటపాటల్లో విజేతలకు బహుమతులు తో పాటు సన్మానం ఉంటుందని, సామూహిక వనభోజనాలు, సాయంత్రం 6 గంటలకు దీపారాధన కార్యక్రమంతో వనభోజన కార్యక్రమం ముగుస్తుందని తెలిపారు. పద్మశాలి కులస్తుల కుటుంబ సమేతంగా విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మరో మారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత హనుమకొండ జిల్లా పద్మశాలి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శులు కేదాశి వెంకటేశ్వర్లు, దిడ్డి రమేష్, వనభోజన కార్యక్రమ నిర్వాహణ కమిటీ కో కన్వీనర్ వైద్య రాజగోపాల్, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు పోరండ్ల కృష్ణ ప్రసాద్, జిల్లా మీడియా కోఆర్డినేటర్ పులికంటి రాజేందర్,సత్కారి సంతోష్ రాజ్, గుండేటి చక్రపాణి, పద్మశాలి కులస్తులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలలో హోరా హోరీగా జోనల్ స్పోర్ట్స్



**ప్రజాపక్షం/రాయపర్తి:** మండల కేంద్రంలోని సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో నిర్వహిస్తున్న 11వ జోనల్ స్పోర్ట్స్ మీట్ రెండవ రోజు క్రీడా పోటీలు హోరాహోరీగా కొనసాగుతున్నాయి. ఈ క్రీడా పోటీల్లో విద్యార్థి ఉత్సాహంగా పాల్గొంటున్నారు. ఈ క్రీడా పోటీలను మల్టీజోనల్ అధికారి అలివేలుతోపాటు పాఠశాల ప్రిన్సిపాల్ సరిత పర్యవేక్షించారు. అథ్లెటిక్స్‌లో భాగంగా అండర్. 17 విభాగంలో 1500 మీటర్ల రన్నింగ్‌లో రాయపర్తి పాఠశాలకు చెందిన విద్యార్థి మన్విత ప్రథమ, పరకాల పాఠశాల విద్యార్థి సుస్మిత ద్వితీయ, ధర్మసాగర్‌కు చెందిన మన్విత ప్రథమ, పరకాల పాఠశాల విద్యార్థి సుస్మిత ద్వితీ, ధర్మసాగర్ పాఠశాల ధరణి తృతీయ స్థానం సాధించారు. అండర్. 19 విభాగంలో సీహెచ్ చరిష్మా ప్రథమ, మడికొండ కీర్తి జోష్నా ద్వితీయ స్థానం మహబూబాబాద్, తృతీయ స్థానం వర్షిని తేజ రాయపర్తి గెలుపొందారు. 200 మీటర్ల అండర్. 14 విభాగంలో కీర్తన ఆత్మకూరు ప్రథమ, జ్ఞానేశ్వరి పర్వతగిరి ద్వితీ, శ్రీహర్ష హసన్‌పర్తి తృతీయ, అండర్. 17 విభాగంలో చందన మడికొండ ప్రథమ, అనిత రాయపర్తి ద్వితీ, నిక్షిత ధర్మసాగర్ తృతీయ, అండర్. 19లో అశ్విని మహబూబాబాద్, సుష్మ మడికొండ, వర్షినితేజ రాయపర్తి గెలుపొందారు. 100 మీటర్ల అండర్. 14 విభాగంలో మేఘన దుగ్గొండి ప్రథమ, జ్ఞానేశ్వరి పర్వతగిరి ద్వితీయ, అండర్. 17 విభాగంలో చందన ప్రథమ, అంజలి నర్సింహులపేట ద్వితీయ గెలుపొందారు. అండర్. 19 విభాగంలో అశ్విని మహబూబాద్ ప్రథమ, హిందూ రాయపర్తి ద్వితీయ, బాల్ బ్యాడ్మింటన్‌లో అండర్. 17లో విన్నర్స్ పరకాల, రన్నరప్ హసన్‌పర్తి, అండర్. 19లో విన్నర్స్ పరకాల, నర్నరప్ మహబూబాబాద్, చెస్ అండర్. 14 రన్నర్ విభాగంలో విన్నర్ రాయపర్తి, రన్నరప్ హసన్‌పర్తి, అండర్. 17లో విన్నర్ తొర్రూరు, రన్నరప్ నర్సింహులపేట, క్యారమ్స్ అండర్. 14లో మహబూబాబాద్ ప్రథమ, హసన్‌పర్తి ద్వితీ, అండర్. 17లో పరకాల ప్రథమ, తొర్రూరు ద్వితీయ, వాలీబాల్, హ్యాండ్ బాల్, ఖోఖో, కబడ్డీ, లాంగ్ జంప్ తదితర క్రీడలు పీడీ, పీఈటీల సమక్షంలో హోరా హోరీగా కొనసాగుతున్నాయి.

# కివి పాఠశాలలో వందేమాతర 150వ దినోత్సవ వేడుకలు



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** వందేమాతరం రంచించబడి ఆలపించబడిన ఈ రోజుకు 150 సంవత్సరాలు అయినందున ఈ ప్రత్యేక దినోత్సవాన్ని పురస్కరించుకొని కేంద్ర ప్రభుత్వం వారి ఆదేశాల మేరకు కివి పాఠశాల యందు విద్యార్థిని విద్యార్థులు, అధ్యాపక బృందం, పాఠశాల పరిసర ప్రాంతాల వారు అందరూ కలిసి ఉదయం 10 గంటలకు వందేమాతరం గీతాన్ని కలిసికట్టుగా ఆలపించారు. పాఠశాల ప్రిన్సిపాల్ దాసి సతీష్ మూర్తి, వైస్ ప్రిన్సిపాల్ అన్నదేవర ప్రవీణ్ కుమార్, పాఠశాల డైరెక్టర్ దాసి రజిని, విద్యార్థిని, విద్యార్థులు, అధ్యాపక బృందం, స్థానికులు పాల్గొన్నారు.

# వందేమాతరానికి 150 ఏళ్లు పూర్తి

**ప్రజా పక్షం/నెక్కొండ:** వందేమాతరం రచనకు 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా నెక్కొండ మండలంలో మార్కెట్, పాఠశాలల్లో, కాలనీల్లో, ప్రజా వేదికలపై వందేమాతరం గీతాలాపన ప్రతిధ్వనించింది. పల్లె నుంచి పట్టణం దాకా వందేమాతరం నినాదాలు మారుమోగాయి. పిల్లల నుంచి పెద్దల వరకు అందరూ తల్లి భారత మాతకు వందనాలు అర్పించారు. నెక్కొండ జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులు, పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు గేయాన్ని ఆలపించారు. పూర్వ విద్యార్థులతో కలిసి సీఐ శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు. విద్యార్థులు జాతీయ పతకాలతో ఊరంతా తిరుగుతూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈదునూరి సాయికృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్జనలో పోటీతత్వం పెంపొందించుకోవాలి



**ప్రజాపక్షం/ఖానాపూర్:** విద్యార్జనలో పోటీతత్వం కలిసి ఉండాలని, విద్యార్థుల ప్రతిభను గుర్తించి వారిని ప్రోత్సహించేలా కృషి చేస్తున్నట్లు తెలంగాణ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం మండల కోఆర్డినేటర్ చరణ్ సింగ్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని జడ్పి పాఠశాలలో టి సాట్..జిహెచ్‌ఎంఎ ఆధ్వర్యంలో సంయుక్తంగా వార్షిక పోటీ పరీక్షలను శుక్రవారం నిర్వహించారు. దీనిలో భాగంగా 6....10 తరగతుల విద్యార్థులకు వ్యాసరచన, వకృత్వం, క్విజ్ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శ్రీదేవి ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు శ్రమిస్తున్నారని అన్నారు. విద్యార్థులకు పోటీ పరీక్షల ద్వారా తమ ప్రతిభను నిరూపించుకునే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమండలో మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలల విద్యార్థులు 55 మందికి పైగా తమ గైడ్ టీచర్, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజేతలైన విద్యార్థులకు సర్టిఫికేట్ ప్రధానం చేశారు. పోటీలలో మూడు విభాగాలలో ప్రథమ స్థానంలో నిలిచిన ముగ్గురు విద్యార్థులు ఈ నెల 10వ తేదీన నిర్వహించే జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు సోమలక్ష్మి , ఉపాధ్యాయులు రామ్ మోహనరావు, రవీందర్, మోతీలాల్, శశికుమార్, వీరన్న, శ్రీనివాస్, రవికుమార్‌లతో పాటు ఎంఆర్‌సి సిబ్బంది మహేందర్, రమేష్, శశిధర్ పాల్గొన్నారు.

# జనగాం తరలివెళ్లిన సిఐటియు నాయకులు

**ప్రజాపక్షం/పాలకుర్తి:** జనగాం జిల్లా కేంద్రంలో జరిగే సీఐటీయూ జిల్లా 4వ మహాసభలను విజయవంతం చేసేందుకు శుక్రవారం తరలివెళ్లారు. .తరలివెళ్లిన వారిలో అంబటి సోమయ్య, తోట రాజు, సమ్మయ్య, సారయ్య, ఉప్పలయ్య, సంపత్, రాంచంద్రం ఉన్నారు.

# రోగులకు లంగ్ ట్రాన్స్‌ప్లాంట్‌తో కొత్త జీవితం

**ప్రజాపక్షం/హనుమకొండటౌన్ :** మందులతో నియంత్రించలేని తీవ్రమైన ఊపిరితిత్తుల వ్యాధులతో బాధపడుతున్న రోగులకు లంగ్ ట్రాన్స్‌ప్లాంట్ జీవం తిరిగి ఇచ్చే వైద్య పద్ధతి అని యశోద ఆసుపత్రి కన్సల్టెంట్ ట్రాన్స్‌ప్లాంట్ పల్మనాలజిస్ట్ డాక్టర్ వడ్డేపల్లి చేతన్ రావు,రోబోటిక్ ,మినిమల్లీ ఇన్వాసివ్ థొరాసిక్ సర్జన్ డాక్టర్ మంజునాథ్ బలే తెలిపారు. ఇందులో దెబ్బతిన్న ఊపిరితిత్తులను బ్రెయిన్‌డెడ్ దాతల ఆరోగ్యకరమైన ఊపిరితిత్తులతో మార్చి రోగులు తిరిగి స్వేచ్ఛగా శ్వాసించగలుగుతారని అన్నారు. శుక్రవారం హనంకొండ బాలసముద్రం యశోద హాస్పిటల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ భారతదేశంలో ఈ రంగంలో ఇటీవల సంవత్సరాల్లో గణనీయమైన పురోగతి సాధించబడిందని, హైదరాబాద్‌లోని యశోద ఆసుపత్రులు దేశంలోనే ప్రముఖ లంగ్ ట్రాన్స్‌ప్లాంట్ కేంద్రంగా ఎదిగాయని తెలిపారు. ఇక్కడ




పల్మనరీ ఫైబ్రోసిస్, కప్డ్, బ్రాంకీక్టాసిస్, పోస్ట్‌కోవిడ్ లంగ్ డ్యామేజ్ వంటి సంక్లిష్ట వ్యాధులకు విజయవంతమైన ట్రాన్స్‌ప్లాంట్లు నిర్వహించబడ్డాయని, ఇందులో ఒక చారిత్రాత్మక ఘట్టంగా, యశోద ఆసుపత్రులు భారతదేశంలో మొదటిసారిగా పారాక్వాట్ వల్ల జరిగిన ఊపిరితిత్తుల ఫైబ్రోసిస్‌కి విజయవంతమైన లంగ్ ట్రాన్స్‌ప్లాంట్ చేశారన్నారు. మరో విశేష ఘట్టంగా 12 సంవత్సరాల వయస్సు గల బాలుడు పారాక్వాట్ కారణంగా ఊపిరితిత్తుల నష్టం పొందిన తర్వాత ప్రపంచంలోనే అత్యంత పిన్న వయస్కుడిగా విజయవంతంగా లంగ్ ట్రాన్స్‌ప్లాంట్ పొందాడని తెలిపారు.ట్రాన్స్‌ప్లాంట్ తర్వాత సంరక్షణ చాలా ముఖ్యం అని, ఇన్ఫెక్షన్ నియంత్రణ, క్రమం తప్పని ఫాలోఅప్‌లు, పునరావాసం మానసిక ప్రోత్సాహం దీర్ఘకాల ఫలితాలకు కీలకం అన్నారు. చాలా మంది రోగులు ఇప్పుడు సాధారణ జీవితానికి తిరిగి వచ్చి విద్య, ఉద్యోగం, కుటుంబ జీవితాన్ని ఆనందంగా కొనసాగిస్తున్నారని అయితే ఈ అద్భుతాల వెనుక అవయవదానం అత్యంత ముఖ్యమైనదని, ఒక్క దాత ఎనిమిది ప్రాణాలను రక్షించగలదని,ప్రతి ఒక్కరూ అవయవదానం చేయాలనే సంకల్పం తీసుకుంటే మరెంతోమందికి జీవనావకాశం లభిస్తుందనీ అన్నారు.ఈ కార్యక్రమంలో భలే మంజునాథ్ సర్జన యశోద హాస్పిటల్ హైటెక్ సిటీ, హాస్పిటల్ సిబ్బంది సాయి వెంకట మద్దు, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా ఇంజనీరింగ్ కాలేజ్ ఎన్‌సిసి ఆధ్వర్యంలో వందేమాతరం గీతాలపన

**ప్రజాపక్షం/కెయు క్యాంపస్ :** కాకతీయ యూనివర్సిటీ మహిళా ఇంజనీరింగ్ కాలేజ్ ఎన్సిసి విభాగం 8టి గర్ల్స్ బెటాలియన్ కేర్టేకర్ అధ్యాపకురాలు వై యశస్విని, ఎన్సీసీ కమాండర్ ఆధ్వర్యంలో కాకతీయ యూనివర్సిటీ పరిపాలన భవనంలో వందేమాతరం గీతం 150 సంవత్సరాల సందర్భం పురస్కరించుకొని ఆలపించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ ప్రొఫెసర్ కె .ప్రతాపరెడ్డి పాల్గొన్నారు. తదనంతరం ఎన్సిసి క్యాడేట్స్ జాతీయ భావాన్ని పెంపొందించేలా గట్టిగా నినాదాలు భారత్ మాతాకీ జై అంటూ చేశారు. ఎన్సిసి జూనియర్ అండర్ ఆఫీసర్ సాయి తేజ, సుదీప్తి, ఎన్సిసి క్యాడెక్స్ పాల్గొని విజయవంతం చేశారు. కళాశాల ఎన్ఎస్ఎస్ అదేవిధంగా కళాశాలలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థినిలు 500 మంది పాల్గొని వందేమాతరం గీతాలాపన చేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ అర్చన, సురేందర్, సాయి తరుణ్, కిరణ్, దీప్తి, వైష్ణవి , జోష్ణ అనూష, కిషన డాక్టర్ వీణ, నాన్ టీచింగ్ సిబ్బంది సుమన్ శ్రీనివాస్, ఫిరోజ్ హుస్సేన్, సాయి అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఇంచార్జ్ ఆర్. వెంకటేశ్వర్లు, కళాశాల సూపరిండెంట్ వీరు నాయక్ తాజుద్దీన్ బాబా తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి మార్కెట్ చైర్మన్ పరామర్శ



**ప్రజాపక్షం/వర్ధన్నపేట:** వర్ధన్నపేట మండలంలోని కత్రీయాల గ్రామానికి చెందిన చెంగల సమ్మయ్య గౌడ్ మృతి చెందడంతో శుక్రవారం మృతుడు సమ్మయ్య కుటుంబాని పరామర్శించి పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా వారి వెంట ఇందిరమ్మ కమిటీ సభ్యులు గుజ్జ రవీందర్ రెడ్డి, కత్రీయాల టెంపుల్ చైర్మన్ కట్ట వెంకటయ్య బుర్ర సురేందర్ గౌడ్, తీగల సమ్మయ్య గౌడా వీరేశం కట్ట ఐలయ్య, ముత్యాల సంజీవ తదితరులు ఉన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ మండలాధ్యక్షుడు

**ప్రజాపక్షం/ఖానాపూర్:**మండలంలోని బుధరావుపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు మొలకల మురహరి తాతయ్య మొలకల సాయిలు అనారోగ్యంతో మరణించగా ఆయన పార్థీవ దేహాన్ని ఖానాపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నర్సంపేట ఏఎంసి మార్కెట్ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు శుక్రవారం సందర్శించి నివాళులు అర్పించారు. ఆయన వెంట ఖానాపూర్ మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ వీరమనేని సాగర్‌రావు, ఎస్‌కె లాల్ పాషా, బుధరావుపేట గ్రామ పార్టీ అధ్యక్షులు లింగిడి వెంకన్న, గిరగాని నరసయ్య, చాంద్ పాషా, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## నెక్కొండలో పైపులైన్‌కు వేగంగా మరమ్మతులు

**ప్రజా పక్షం/నెక్కొండ:** మండలంలో చాలా ఏళ్ల క్రితం వేసిన తాగునీటి పైపులైన్ దెబ్బతినడంతో ప్రజలకు ఇబ్బందులు తలెత్తాయి. దీనిపై స్పందించిన పంచాయతీ కార్యదర్శి దయ్యాల సదానందం స్వయంగా పర్యవేక్షిస్తూ మరమ్మతు పనులు చేయించారు. పని ప్రగతిని పరిశీలించిన సందర్భంగా సదానందం మాట్లాడుతూ.ప్రజలకు నిరంతరం నీటి సరఫరా కల్పించడమే లక్ష్యం. పాత పైపులైన్‌ను దశల వారీగా మారుస్తామన్నారు. సహాయక చర్యలు చేపడుతున్న గ్రామపంచాయతీ అధికారులు, సిబ్బందికి నెక్కొండ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యార్థి వ్యతిరేక విధానాలపై ఉద్యమిద్దాం

**ప్రజాపక్షం/కెయు క్యాంపస్ :** జంపాల చంద్రశేఖర ప్రసాద్ 50వ వర్ధంతి సభ సందర్భంగా పిడిఎస్ యూ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో పీడీఎస్ యూ నిర్మాత జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ 50వ వర్ధంతి సభను హన్మకొండ భీమారం లో ఉమ్మడి జిల్లా అధ్యక్షులు గుర్రం అజయ్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికిముఖ్య వక్తగా విచ్చేసిన పీడీఎస్‌యూ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎలకంటి రాజేందర్ మాట్లాడుతూ దేశంలో అనేక విద్యా వ్యతిరేక విధానాలు ముందుకు వస్తున్నాయని, యుజిసి నూతన విధానాలు వలన యూనివర్సిటీలు స్వయం ప్రతిపత్తిని కోల్పోతున్నాయని, విసిగా వ్యాపార వ్యక్తులు కూడా ఉండవచ్చు అనే అంశం యూనివర్సిటీలను యూనివర్సిటీలను వ్యాపార కేంద్రంగా మార్చేలా ఉన్నాయని అంతేగాక యూనివర్సిటీలలో కార్పొరేట్ పెట్టుబడిదారులు రాజకీయ నాయకులు ప్రవేశిస్తున్నారని అన్నారు.నూతన విద్యా విధానం 2020 కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చి విద్యార్థి పాఠ్య పుస్తకాలలో మతపరమైన , అంశాలను ప్రవేశపెడుతున్నదని ఈరోజు బెనారస్ లాంటి యూనివర్సిటీలలో జ్యోతిష్యము కర్మ సిద్ధాంతాన్ని భూత వైద్యము ప్రవేశపెడుతుందని అన్నారు. కర్ణాటకలో డార్విన్ పాఠ్యాంశాన్ని తీసేస్తున్నారని, శాస్త్రీయ విద్యా విధానం కలిగి ఉండవలసినటువంటి యూనివర్సిటీలు ఈరోజు మత కల్లోలాలకు కేంద్రంగా మారుస్తున్నారని ఆయన తెలిపారు.మనం అందరం విప్లవ విద్యార్థులు అయినటువంటి జార్జి రెడ్డి, జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ లను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. శాస్త్రీయమైన విద్య సాధనకై పోరాడవలసిన బాధ్యత ప్రతి విద్యార్థి పై ఉన్న



దన్నారు. పిడిఎస్‌యూ ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి మహేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో రేవంత్ సర్కార్ పేదలకు విద్యార్థులు విద్యను దూరం చేసే కుట్రను చేస్తున్నారని అందులో భాగంగానే బడ్జెట్లో విద్యారంగానికి తక్కువ శాతం కేటాయిస్తున్నారని,అంతే కాకుండా విద్యార్థులకు స్కాలర్షిప్ ఫీజు రీఎంబర్స్మెంట్ విడుదల చేయకుండా అనేకమైన ఇబ్బందులు పెడుతున్నారని, ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలలు రాష్ట్రంలో 18 వేల పైచినుకు మూతపడ్డాయని అన్నారు. కనీసం కరెంట్ లేని స్కూల్స్ కూడా తెలంగాణ రాష్ట్రంలో ఉన్నాయని కోచడానికి బెంచ్ లు కూడా లేవని పాఠ్యాంశాలు బోధించడానికి టీచర్స్ కూడా కరువయ్యారని,పాఠశాలలో మరుగుదొడ్లు లేవని తక్షణమే రేవంత్ సర్కార్ మేల్కొని 8500 కోట్ల పెండింగ్ స్కాలర్షిప్ ,ఫీజ్ రియంబర్స్మెంట్ విడుదల చేయాలని ప్రతి యూనివర్సిటీల అభివృద్ధికికనీసం 500 కోట్లు అయినా కేటాయించాలని, మూతబడిన స్కూలను తక్షణమే రీ ఓపెన్ చేయాలని ప్రవేట్ కార్పొరేట్ ఫీజ్ దోపిడీలను అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు నాయకులు అంకిత, పవని, సన్నీ, రమణ, రాజు, వేంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డిపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**ప్రజాపక్షం/వెంకటాపూర్ :** వర్షాకాలంలో రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం గ్రామ గ్రామాన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్న విషయం తెలిసిందే. కాగా, వెంకటాపూర్ మండలం ఎల్లారెడ్డిపల్లి గ్రామస్తుల, రైతుల సౌకర్యం గ్రామంలోని భద్రకాళి గ్రామైక్య సంఘం అధ్యక్షురాలు కొలనుపాక పద్మ, సెంటర్ ఇంచార్జ్ గంద్రకోట సుమలత ల ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏపిఎం ధర్మ, సీసీ బీమా నాయక్ లు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రైతులు ధాన్యాన్ని దళారులకు విక్రయించకుండా నేరుగా గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రానికి తరలించి లబ్ధి పొందాలని అన్నారు. కోసిన ధాన్యాన్ని తేమశాతం ఎక్కువ లేకుండా రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని వారు సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సెంటర్ ఇంచార్జ్ సుమలత తగు జాగ్రత్తలు తీసుకోవాలని వారు ఆదేశించారు. అదేవిధంగా వీ ఓ అధ్యక్షురాలు పద్మ, సెంటర్ ఇంచార్జ్ సుమలత మాట్లాడుతూ... ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహన కొనసాగుతుందని అన్నారు. రైతులు



పంట పొలాన్ని కోసిన వెంటనే ధాన్యాన్ని ఆరబెట్టి తేమ శాతం లేకుండా చేసిన అనంతరమే ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని అన్నారు. నాణ్యమైన ధాన్యాన్ని తీసుకువచ్చిన రైతులకు మాత్రమే ప్రభుత్వ మద్దతు ధర వర్తిస్తుందని సూచించారు. ఎల్లారెడ్డిపల్లి రైతులు అవకాశాన్ని సభ్యులను చేసుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రమేష్, సెంటర్ నిర్వాహకులు కొలనుపాక సంధ్యా రాణి, ఎర్ర వేణి స్వరూప, గ్రామస్తులు బేతి సతీష్ యాదవ్, కొంపెల్లి దేవేందర్ రెడ్డి, బైకని చిన్న రాజయ్య, బోయిని సుధాకర్, వీరబోయిన సాంబయ్య, గువ్వ వీర స్వామి, వీరబోయిన మధుకర్, మర్రి సాంబయ్య, సోమిడి మొగిలి, బండి శ్రీనివాస్, మెంతుల దేవేందర్, హమాలీలు, రైతులు, గ్రామస్తులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటా

**ప్రజాపక్షం/సంగెం:** కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. శుక్రవారం సంగెం మండలం మొండ్రాయి, నర్సానగర్ గ్రామాల్లో ఇటీవల వివిధ కారణాలతో మృతిచెందిన ఇండ్ల మల్లయ్య, పరికి గట్టమ్మ, ఓదెల కుమారస్వామి కుటుంబాలను చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు. అనంతరం గత ఏడాది మృతిచెందిన గొల్లపలికి చెందిన ఎల్లబోయిన రాజాలు ప్రథమ వర్ధంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యులు ఏర్పాటుచేసిన విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాజాలు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మాజీ ఎమ్మెల్యే వెంట బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సారంగపాణి, సంగెం సొసైటీ ఛైర్మన్ వేల్పుల కుమారస్వామి, సీనియర్ నాయకులు నిమ్మ వెంకటేశ్వర్‌రావు, జడ్పీటీసీ గోవర్దన్, బాలకృష్ణ, మొగిలి, నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల శ్రేయస్సు కోసం శ్రమిస్తున్న ఎమ్మెల్యే దొంతి

**ప్రజా పక్షం/నెక్కొండ:** రైతుల సంక్షేమం కోసం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని నెక్కొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం నెక్కొండలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో హరీష్‌రెడ్డి మాటాల్డుతూ.. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కృషి ఫలితంగా నెక్కొండ వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి ప్రభుత్వం రూ. 1.83 కోట్ల నిధులను మంజూరు చేసిందన్నారు. ఇందులో రూ. 99 లక్షలతో సీసీ పనులు, రూ. 84 లక్షలతో షెడ్ల నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. రైతులు, వ్యాపారులు మరింత సౌకర్యవంతమైన వాతావరణంలో వ్యాపారం సాగించేందుకు ప్రజల అభివృద్ధి కోసం కృషి చేస్తున్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ప్రజా మనసులను గెలుచుకున్నారన్నారు. మార్కెట్ యార్డు అభివృద్ధికి నిధుల మంజూరుకి సహకరించినందుకు ఎమ్మెల్యకు మార్కెట్ పాలకవర్గం, అధికారులు, రైతులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కార్యదర్శి కృష్ణ మీనన్, మార్కెట్ కమిటీ సభ్యులు కందిక సుమలత, మామిండ్ల మల్లారెడ్డి, దూదిమెట్ల కొమురయ్య, తాళ్లూరి నర్సింహస్వామి, కొత్తపల్లి రత్నం, జమ్ముల సోమయ్య, బొమ్మ రమేశ్, మహ్మద్ ఖలీల్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే చల్లా

**ప్రజాపక్షం/గీసుకొండ:** మండలంలోని కొమ్మాల గ్రామంలో ఇటీవల వివిధ కారణాలతో మృతిచెందిన ఏపూరి సుశీల, వీరాటి మోహన్‌రెడ్డి, జక్కుల అయిలయ్య కుటుంబ సభ్యులను పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. కార్యకర్తల కుటుంబాలకు ఎల్లపుడు అండగా ఉంటామన్నారు. చల్లా వెంట బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## పోరాట స్ఫూర్తిని రగిలించిన జాతీయ గేయం వందేమాతరం

### జిల్లా అదనపు ఎస్పీ నరేష్ కుమార్

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** స్వాతంత్ర్య ఉద్యమకారుల్లో పోరాట స్ఫూర్తిని రగిలించిన జాతీయ గేయం వందేమాతరం సామూహిక గీతాలాపన అని జిల్లా అదనపు ఎస్పీ నరేష్ కుమార్ కొనియాడారు. జాతీయ గేయం రచించి 150 సం. పూర్తయిన విశేష సందర్భంగా వందేమాతరం గీతాలాపన కార్యక్రమం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ శ్రీనరేష్ కుమార్ తో హాజరైన పోలీస్ అధికారులు, సిబ్బంది అందరూ దేశభక్తి ఉద్దేశంతో సామూహికంగా వందేమాతరం గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ (అడ్మిన్) రత్నం, ఆర్ఐ పూర్ణచందర్,ఆర్ఎస్ఐలు, జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది, స్పెషల్ పార్టీ సిబ్బంది, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఎస్‌జిఎఫ్ హాండ్‌బాల్ పోటీలకు వర్షిణి ఎంపిక

**ప్రజాపక్షం/వేలేరు :** వేలేరు మండలంలోని మల్లికుదుర్ల జడ్‌పిహెచ్ఎస్ ప్రభుత్వపాఠశాలకు చెందిన బట్టు వర్షిణి ఈనెల 2న పైడిపల్లిలో జరిగిన జిల్లా స్థాయి ఎస్‌జిఎఫ్ హాండ్‌బాల్ అండర్ 17 సంవత్సరాల విద్యార్థిని ఈపోటీలలో విజేతగా నిలిచి ఈనెల 7,8,9 తేదీలలో మహబూబ్ నగర్ జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనందున పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె జయసాగర్, ఫిజికల్ డైరెక్టర్ ఎ రాజేశ్వరి,అమ్మఆదర్శపాఠశాల కమిటీ అధ్యక్షుడు మారుపాక సత్య,ఉపాధ్యాయులు జి రమేష్,ఎం శ్రీనువిద్యానంద్,ఎస్ గోపాల్,బి సురేష్‌రెడ్డి,ఎ రాజు, ఎరమాదేవి,టి సునీత తదితరులు అభినందించారు.

**జిల్లా స్థాయి పోటీలకు ఎ కీర్తన ఎంపిక....**

వేలేరు మండంలోని మల్లికుదుర్ల గ్రామానికి చెందిన ఎ కీర్తన టి సాట్, టిఎస్ జిహెచ్ఎమ్ఎ స్టేట్ గెజిటెడ్ హెడ్‌మాస్టర్స్ అసోసియేషన్ ఆన్వల్ స్టుడెంట్స్ కాంపిటీషన్ మండలస్థాయి ఉపన్యాస,క్విజ్ పోటీలలో ప్రధమస్థాయి విజేతగా నిలిచిన సంధర్భంగా పాఠశాల సిబ్బంది అభినందించడం జరిగింది.

## విద్యుత్ స్థంభంపై నుండి పడి వ్యక్తికి తీవ్రగాయాలు

**ప్రజాపక్షం/వేలేరు :** మండలకేంద్రానికి చెందిన గజ్జెల్లి వేణు మల్లికుదుర్ల గ్రామసమీపంలోని శ్రీగట్టుమల్లికార్జునస్వామి దేవస్థానం సమీపంలో డిష్ కేబుల్ వైర్ సరిచేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి చేతులకు,చాతి బాగాన గాయాలు కాగా విద్యుత్ స్థంభంపై నుండి కింద పడిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది.స్థానికులు 108 సిబ్బందికి సమాచారం అందించగా సంఘటనా స్థలానికి చేరుకొని చికిత్స నిమిత్తం 108 అంబులెన్స్‌లో డా. ఇఆర్‌సిపి జగదీష్ సలహా మేరకు ఎంజిఎంకు తరలించామని 108 సిబ్బంది ఈఎంటి దినేష్, పైలెట్ సునీల్ తెలిపారు,స్థానికుల వివరాల ప్రకారం వేలేరు మండలకేంద్రానికి చెందిన బిల్ల యుగెందర్ వద్ద డిష్ వర్కు చేస్తున్నాడని తెలిపారు.

# రైతులను ఆధునిక పంటల వైపు మళ్లించాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ




**ప్రజాపక్షం/భూపాలపల్లి :** రైతాంగాన్ని ఆధునిక పంటలవైపు మళ్లించడంతో పాటు అవసరం మేర మందులు వినియోగంపై రైతులకు అవగహన కల్పించడలో ఫర్టిలైజర్ దుకాణం డీలర్ల పాత్ర చాలా కీలకమని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. శుక్రవారం ఐడి ఓసీ కార్యాలయపు సమావేశపు హాలులో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఇన్‌పుట్ డీలర్లకు నిర్వహించిన ccదేశీ డిప్లమా ఇన్ అగ్రికల్చర్ ఎక్స్టెన్షన్ సర్వీస్ ప్రోగ్రామ్ లో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొని ఇన్పుట్ డీలర్లకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ, జిల్లాలో ఇప్పటివరకు 6 బ్యాచ్ లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించి విజయవంతంగా పూర్తి చేసినట్లు తెలిపారు. గ్రామాలలో పురుగు మందు దుకాణాలు నిర్వహించుకోవడాకి అవకాశం లభించిందని 7వ బ్యాచ్ లోని వ్యక్తులు సైతం వ్యవసాయ సైంటిస్టులచే నిర్వహించే అవగాహన కార్యక్రమాలకు హాజరు కావాలని సూచించారు. వ్యవసాయ రంగంలో కొత్త వరవడికలు నేర్చుకొని గ్రామీణ స్థాయిలో రైతాంగానికి వెన్నుదన్నుగా నిలవాలని స్పష్టం చేసారు. రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులు, ఎరువులు, విత్తనాలు, పురుగుమందులు వాడకం వంటి అంశాలపై సరైన అవగాహన కలిగించడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. ఇన్‌పుట్ డీలర్లు రైతులకు నమ్మకమైన సమాచారం, నాణ్యమైన ఉత్పత్తులు అందించి వ్యవసాయ ఉత్పత్తులు పెంచడంలో కీలక పాత్ర పోషించాలని సూచించారు. అలాగే వ్యవసాయ రంగం ఆధునికత వైపు దూసుకుపోతున్న ఈ కాలంలో, ప్రతి ఇన్‌పుట్ డీలర్ రైతుల మిత్రుడిగా, మార్గదర్శిగా వ్యవహరించాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు, ఔత్సాహిక డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి అక్రమాలను ఎదిరిస్తే తప్పుడు కేసులు

### తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకుడు ఎస్‌పికె సాగర్



**ప్రజాపక్షం/భూపాలపల్లి :** భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, భూపాలపల్లి పట్టణ సీఐ డి .నరేష్ కుమార్ లతో తనకు ప్రాణహాని ఉందని తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకుడు ఎస్‌పీ కే సాగర్ ఆరోపించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కాకతీయ ప్రెస్ క్లబ్ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, భూపాలపల్లి జిల్లా కేంద్రంలో అంబేద్కర్ సెంటర్ వద్ద తాడేపల్లి రాజబాబు, సత్యనారాయణ మున్సిపాలిటీ చట్టాలకు అతిక్రమించి, వారి అనుమతులకు విరుద్ధంగా నిర్మించిన బిల్డింగ్ పై గత సంవత్సరం క నుండి రాతపూర్వక ఫిర్యాదులు చేసినట్టు తెలిపారు. మున్సిపల్ కమిషనర్ భూపాలపల్లి, జిల్లా కలెక్టర్ భూపాలపల్లి రాతపూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

నేను చేసిన పిర్యాదును సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంతో రాష్ట్ర ఉన్నత న్యాయస్థానాన్నిఆశ్రయించినట్లు తెలిపారు. నా అభ్యర్థనను పరిగణంలో తీసుకొని మధ్యంతర ఉత్తర్వులు భవనాన్ని సీల్ చేయాలని మున్సిపాలిటీ కమిషనర్, జిల్లా కలెక్టర్ భూపాలపల్లి కి ఆదేశాలు జారీ చేసినట్టు తెలిపారు. హైకోర్టు ఆదేశాలపై మున్సిపాలిటీ కమిషనర్ నామమాత్రంగా భవనాన్ని సెల్లార్, పెంట్ హౌస్ మాత్రమే సీల్ చేసి డివియేషన్ జరిగిన ప్రతి చోట సీల్ చేయకుండా న్యాయస్థాన మధ్యంతర ఉత్తర్వులు ఉల్లంఘించారనీ తెలిపారు. అనునిత్యం ప్రజా సమస్యల కొరకు అధికార పార్టీ ఇచ్చిన హామీలను ప్రశ్నిస్తూనే ఉంటా ప్రజల పక్షాన పోరాడుతూనే ఉంటానని యావత్ ప్రజానీకానికి తెలియజేస్తున్నానని తనకు తగిన రక్షణ కల్పించాలని జిల్లా ఎస్పీ, రాష్ట్ర డిజిపికి విజ్ఞప్తి చేశారు.

# వందేమాతరం సాముహిక గేయాలపన

### పసర గ్రామపంచాయతీ ఇఒ శరత్‌బాబు

**ప్రజాపక్షం/గోవిందరావుపేట :** మండలం లోని పసర గ్రామ పంచాయితీ ఈవో శరత్‌బాబు అధ్వర్యంలో వందేమాతరం సాముహిక గీతాలపన ఉదయం 10 గంటలకు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈవో శరత్‌బాబు మాట్లాడుతూ ఈ రోజు మన దేశానికి ఎంతో గౌరవ దాయకమైన రోజు మన స్వాతంత్ర సమరయోధులకు స్ఫూర్తి ఇచ్చిన రోజు మన హృదయాల్లో దేశభక్తిని వెలిగించిన వందేమాతరం గేయానికి నేటితో 150సంవత్సరాలు పూర్తవుతున్నాయి అన్నారు వందేమాతరం గీతం మన దేశ స్వాతంత్ర్య పోరాటానికి నాంది పలికిన జాతీయ గీతం ఈ తరహా కార్యక్రమాలు యువత దేశభక్తిని పెంపొందిస్తాయి ప్రతి పౌరుడు దేశ సేవలో భాగస్వామి కావాలి అని పేర్కొన్నారు గ్రామంలోని ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ దేశాన్ని గౌరవించాలంటే మన జాతీయ చిహ్నాలను గీతాలను గౌరవించాలి గ్రామాంలో ఇలాంటి కార్యక్రమంను నిర్వహించడం సంతోషకర విషయం అన్నారు ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ పన్నాల ఎల్లారెడ్డి, బుర్ర సురేందర్ గౌడ్ ,మాజీ సర్పంచ్ ముద్దబోయిన రాము,లింగారెడ్డి ,కుమార్, పాష,జిపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు డిజిటల్ తరగతులు

**ప్రజాపక్షం/జఫర్‌గడ్ :** సాంకేతిక విద్యతోనే సమాజ భవిష్యత్తు ఆధారడి ఉంటుందని ప్రాథమిక స్థాయి నుండే విద్యాబోధనలో డిజిటల్ తరగతులను నిర్వహించడం వల్ల విద్యార్థులు భవిష్యత్‌లో రాబోయే పోటీని గ్రామస్థాయి విద్యార్థులు ఎదుర్కోగలరని హిమ్మత్ నగర్ ఉన్నత పాఠశాల గెజిటెడ్ హెచ్‌ఎం మంగు జయప్రకాశ్ అన్నారు. శుక్రవారం మండలంలోని గువ్వలగూడెం ప్రాథమిక పాఠశాలలో పాఠశాల హెచ్‌ఎం పిట్టల మహేందర్ తన సొంత ఖర్చుతో పాఠశాలకు కంప్యూటర్‌ను ఏర్పాటుచేశాడు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసి కార్యక్రమంలో మహేందర్‌ను అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తిమ్మంపేట కాంప్లెక్స్ హెచ్‌ఎం దామెర శారోన్, ఉపాధ్యాయులు నాగరాజు, జరీనా, గ్రామస్థులు రాజకుమార్, విజయ్, స్వప్న, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌ను గెలిపించాలి

**ప్రజాపక్షం/జనగామ టౌన్ :** కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌ను గెలిపించాలని కాంగ్రెస్ మైనార్టి సెల్ ఉపాధ్యక్షుడు, జూబ్లిహిల్స్ ఉప ఎన్నికలలో పార్టీ పరిశీలకుడు మహ్మద్ జమాల్ షరీఫ్ అన్నారు. శుక్రవారం ఆయన జూబ్లిహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలలో ఇంటింటికి తిరిగారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ముస్లీంలపై అనేక అన్యాయాలు, వేధింపులు, హింసలు జరిగాయన్నారు. కావున జూబ్లీహిల్స్ ముస్లీం ప్రజలు కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇదాయత్ మీర్జాన్, సిరాజుద్దీన్, జహంగీర్, సలామత్, అబ్దుల్, నయీం, అబ్దుల్ మొన్న రజి, జాంగిర్, తదితరులు పాల్గొన్నారు.




## అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే ఉల్లాస్

**ప్రజాపక్షం, కమలాపూర్ :** మహిళా సంఘంలో ఉన్న ప్రతి సభ్యురాలు అక్షరాస్యులుగా తీర్చిదిద్దడం కోసమే ఉల్లాస్ యొక్క ముఖ్య ఉద్దేశ్యమని డిపిఎం పద్మప్రియ అన్నారు. డిఆర్‌డివో సెర్ప్ ఆధ్వర్యంలో సాయి కృప మండల సమైక్య కార్యాలయంలో నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చడానికి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉల్లాస్ కార్యక్రమంలో గ్రామైక్య సంఘం అధ్యక్షులు వివోఏ లకి ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా డిపిఎం పద్మ ప్రియ మాట్లాడుతూ... మహిళా తన కుటుంబాన్ని, ఆరోగ్యాన్ని ఆర్థికంగా క్రమశిక్షణతో నడుపుకుంటూ జీవనోపాధి సాధిస్తుందని, చదువుతోనే పేదరిక నిర్మూలన సాధ్యమవుతుందన్నారు. ప్రతి కుటుంబంలో ఉన్న 18 సంవత్సరాల నుంచి 60 సంవత్సరాల లోపు ఉన్న ప్రతి మహిళ చదువు నేర్చుకోవాలని, నగదు లావాదేవీలు జరపకుండా ఆన్‌లైన్ చెల్లింపు చేయడానికి ఎంతో దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిసిలు మహేందర్, కుమారస్వామి, మౌనిక, శ్రీదేవి, సదాలక్ష్మి , జ్యోతి, సిఆర్‌పిలు కవిత, రమ పాల్గొన్నారు.



## భారతదేశాన్ని ఏకతాటి పైకి తెచ్చిన గేయం వందేమాతరం

### మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నాగరాజ్

**ప్రజాపక్షం, కమలాపూర్ :** బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా దేశాన్ని ఏకతాటి పైకి తెచ్చిన మహోజ్వల మంత్రం వందేమాతరం అని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నాగరాజ్ అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సిబ్బంది గీతాలాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 1875 నవంబర్ 7న బంకించంద్ర చటర్జీ ఈ గీతాన్ని రాశారని, ఆయన ఈ గీతంతో దేశ పౌరులు స్వాతంత్ర్యం కోసం అనేక పోరాటాలు చేశారని, ఆ పోరాటంలో ఎంతో మంది ప్రాణాలను త్యాగం చేశారని కొనియాడారు. వందేమాతరం వచ్చి 150 ఏళ్ళు కావడం గర్వించదగ్గ విషయమని అన్నారు. దేశం బాగు కోసం మా బాధ్యతగా వైద్యవృత్తిలో అనేక సేవలు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ భానుచందర్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## జాతీయ స్థాయికి ఎంపికైన సంగీత

**ప్రజాపక్షం, కమలాపూర్ :** 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా పోటీలలో టిజి మోడల్ స్కూల్ కమలాపూర్ విద్యార్థిని మౌటం సంగీత సీఈసీ సెకండ్ ఇయర్ అండర్19 విభాగం వాలీబాల్ క్రీడల్లో రాష్ట్రస్థాయి పోటీలలో ఉత్తమ ప్రతిభను కనబరిచి జాతీయస్థాయిలో మధ్యప్రదేశ్ లోని ఆదర్శ గద్వాల్, నర్సింగాపూర్ లో నవంబర్ 13 నుండి 17 తేదిల్లో జరిగిన పోటీలలో పాల్గొంటున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి. అనిత తెలిపారు. జాతీయస్థాయిలో కూడా మంచి ప్రతిభను ప్రదర్శించి కళాశాలకు, గ్రామానికి పేరు, ప్రఖ్యాతలు తీసుకురావాలని ప్రిన్సిపాల్ అనిత, ఉపాధ్యాయ బృందం రాజు, తల్లిదండ్రులు కోరుతూ అభినందనలు తెలిపారు.

## తప్పిపోయిన బాలుడిని తల్లిదండ్రులకు అప్పగించిన ఎస్ఐ

**ప్రజాపక్షం/ఖానాపూర్:** మండలంలోని అశోక్ నగర్ గ్రామ శివారులోని సైనిక్ స్కూల్‌లో చదువుకుంటున్న భూక్య శశి గురువారం సాయంత్రం ఎవ్వరికి తెలియకుండా హాస్టల్ నుండి వెళ్ళిపోవడంతో ఫిర్యాదు అందుకున్న ఖానాపురం ఎస్ఐ సిహెచ్ రఘుపతి ఆధ్వర్యంలో పోలీసులు క్షణాల్లో కేసును చేదించి బాలుడిని తిరిగి తల్లిదండ్రులకు శుక్రవారం అప్పగించారు.

## వీధి దీపాలు ఏర్పాటు చేయాలని వినతి

**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్ :** సిద్దిపేట మున్సిపల్ పరిధిలోని లింగారెడ్డిపల్లిలో రోడ్డుకు ఇరువైపులా వీధి దీపాలు ఏర్పాటు చేసి రోడ్డు ప్రమాదాలను నివారించాలని శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో బిజెవైఎం రాష్ట్ర నాయకుడు తాటికొండ శ్రీనివాస్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్దిపేట మున్సిపల్ పరిధిలోని 1వ వార్డు లింగారెడ్డిపల్లిలో వీధి దీపాలు వెలుగక చాలా సంవత్సరాలు అవుతుందని,ఎల్లమ్మ గుడి నుండి లింగారెడ్డిపల్లి వరకు బటర్‌ఫ్లై లైట్లు ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమీషనర్‌ను కోరానన్నారు. లింగారెడ్డిపల్లి పరిధిలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్ పనులు అసంపూర్తిగా మిగిలిపోయాయని,వెంటనే డ్రైనేజ్ పనులను పూర్తి చేయాలన్నారు. తమ గ్రామం సిద్దిపేట మున్సిపల్‌లో విలీనమైనప్పటి నుండి అభివృద్ధికి దూరమైందని వాపోయారు. ఇకనైనా మున్సిపల్ అధికారులు తమ వార్డుపై దృష్టిపెట్టి సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యరక్రమంలో తాటికొండ లక్ష్మ ణ్,నక్కల రాజు,విజయ్,సంజయ్ రెడ్డి,ప్రసాద్,స్వామి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

### కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ముక్కీస రత్నాకర్ రెడ్డి

**ప్రజాపక్షం/బెజ్జంకి :** గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు ముక్కీస రత్నాకర్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్‌లు అన్నారు.శుక్రవారం మండల పరిధిలోని గాగిళ్ళాపూర్ గ్రామంలో ఎస్‌సి సబ్ ప్లాన్ నుండి మంజూరైన నిధులతో డ్రైనేజి పనులను ఏఎంసి చైర్మెన్ పులి కృష్ణతో కలిసి ప్రారంభించారు.అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తుందని ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన లేబర్ పాలసీ రాజ్యాంగ విరుద్ధం

### సిఐటియు జాతీయ కోశాధికారి సాయిబాబు

**ప్రజాపక్షం/మహబూబాబాద్:** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం శ్రమశక్తి నీతి 2025 పేరుతో తెచ్చిన నూతన లేబర్ పాలసీ రాజ్యాంగ విరుద్ధమైందని, ఇది కార్మికులను బానిసలుగా మార్చే కుట్రని సీఐటీయూ జాతీయ కోశాధికారి సాయిబాబు విమర్శించారు. సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ అధ్యక్షత వహించారు. రాష్ట్ర కోశాధికారి వంగూరు రాములు, బిల్డింగ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు రామ్మోహన్ రావు, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు, జిల్లా నాయకులు కుమ్మరికుంట్ల నాగన్న, సమ్మెట రాజమౌళి, దుండి వీరన్న, పోతుగంటి మల్లయ్య, ధార స్నేహబిందు, వెలిశాల సుధాకర్, జల్లే జయరాజు, తోట శ్రీనివాస్, వెన్ను మోహన్, గ్యారే కోటేశ్వరరావు, పాల్గొన్నారు

## ప్రపంచ చరిత్రలో అక్టోబర్ విప్లవం స్పూర్తిదాయకం

### ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్



**ప్రజాపక్షం / వరంగల్ :** బూర్జువా భూస్వామ్య పెట్టుబడిదారీ దోపిడీ విధానాలకు ప్రత్యామ్నాయ సమ సమాజాన్ని ఆచరణలో నిరూపించిన రష్యన్ అక్టోబర్ విప్లవం ప్రపంచ చరిత్రలో ఎంతో ఆదర్శంగా నిలిచిందని అదే స్పూర్తితో మతోన్మాదం యుద్దోన్మాదం ఫాసిజంకు వ్యతిరేకంగా పోరాడాల్సిన ఆవశ్యకత ఏర్పడిందని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. ఎంసిపిఐ(యూ) నగర కమిటీ ఆధ్వర్యంలో రష్యన్ అక్టోబర్ విప్లవ 108వ వార్షికోత్సవాల సందర్భంగా సామ్రాజ్యవాద యుద్ధ మతోన్మాద పాసిజంనకు వ్యతిరేకంగా ఎగ్గెని మల్లికార్జున్ అధ్యక్షతన వరంగల్ పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పార్టీ నగర కార్యదర్శి మాలోత్ సాగర్, జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్, యూపీఎస్ఎం రాష్ట్ర కార్యదర్శి కన్నం వెంకన్న, రాష్ట్ర కమిటీ సభ్యులు కుటుంబ బాబురావు, ఏరియా కార్యదర్శులు గణిపాక ఓదేలు, మహమ్మద్ మెహబూబ్ పాషా, పరిమళ, గోవర్ధన్, రాజు, మాలి ప్రభాకర్, మాలోత్ ప్రత్యూష, తాటికాయల రత్నం, సింగారపు దాస్, పోలేపాక రవీందర్, కలకోటి శ్యామ్, సునీత, దామెర, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాలాజీ టెక్నో స్కూల్లో ఘనంగా సంస్మరణ వేడుకలు

**ప్రజాపక్షం / నర్సంపేట :** నర్సంపేట మండలం లక్నేపల్లి గ్రామంలోనిబాలాజీ టెక్నోస్కూల్ 150 సంవత్సరాల వందేమాతరం సంస్మరణ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఎ .రాజేంద్రప్రసాద్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ వందేమాతర గేయాన్ని 1875 నవంబర్ 7న బంకించంద్ర చటర్జీ నవలా ప్రక్రియను పరిచయం చేసిన సాహితీ సుప్రసిద్ధులు భారత మాతకు వందనం అంటూ మొదటి చరణంతో ప్రారంభమైన గేయం స్వాతంత్ర్య సమరంలో ఎందరికో ప్రేరణ ఇచ్చిందని గుర్తు చేశారు . భారత జాతీయ గేయమైన వందేమాతరంను రచించి నేటికి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా దేశమంతా ఈ వేడుకల్లో పాల్గొంటున్నారని, భారతీయులకు వందేమాతరం ఉద్యమ స్పూర్తిగా నిలిచిందని ,ఎందరో ఉద్యమకారులకు మహాబలాన్ని ఇచ్చి సామాన్యులను స్వాతంత్ర్య సమరయోధులుగా తీర్చిదిద్దిందని గుర్తు చేశారు. బెంగాల్ సాయిధ పోరాట దళం నుంచి ఉరిశిక్షకు గురైన తొలి యువకుడు కుదీరామ్ బోస్, వీర సావర్కర్ వంటి ఉద్యమకారులు ఉరికంబాన్ని ఎక్కే ముందు కూడా చిరునవ్వుతో వందేమాతరం అంటూ ఉరికొయ్య వైపు నడిచారని, ఈ గేయం ఎంతటి స్ఫూర్తినిచ్చిందో తెలియజేస్తుందన్నారు. ప్రిన్సిపాల్ పి .రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ బి బి సి వరల్డ్ సర్వీస్ నిర్వహించిన అంతర్జాతీయ పోల్ లో ప్రపంచ ప్రసిద్ధ జాతీయ గేయాలలో వందేమాతరం రెండో స్థానం దక్కించుకుందని , ఇప్పటికీ జాతీయ గౌరవాన్ని, ఐక్యతను చాటుతోందని తెలిపారు. అనంతరం రెండు వేలమంది విద్యార్థులందరూ కలిసి సామూహికంగా వందేమాతరం రాగయుక్తంగా ఆలపించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్, క్రాంతి కుమార్, రవీందర్ రెడ్డి ,ప్రదీప్ ,వినోద్, స్వప్న, సంగీత తదితరులు విద్యార్థులు పాల్గొన్నారు

## వందేమాతర గేయ రచనకు 150 సంవత్సరాలు

### సమ్మక్క సారక్క సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీలో ఘనంగా వేడుకలు

**ప్రజాపక్షం/ములుగు:** సమ్మక్క సారలమ్మ సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ ములుగులో వందేమాతరం గేయ రచన 150 సంవత్సరాలు పూర్తి అయ్యిన సందర్భంగా విశ్వవిద్యాలయం ప్రాంగణంలో ఘనంగా వేడుకలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, బోధనేతలు, బోధేతర సిబ్బంది, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని సామూహికంగా వందేమాతరం గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా అధ్యాపకులు మాట్లాడుతూ 1875 నంబర్ 7వ తేదీన బంకించంద్ర చటర్జీ రచించిన వందేమాతరం గేయం భారత స్వాతంత్ర్య ఉద్యమంలో దేశ ప్రజలందరిని ఏకం చేయడమే కాకుండా వారి హృదయాలలో దేశభక్తి జ్యోతిని రగిలించిందని పేర్కొన్నారు. ఈ గీతం ప్రేరణతో అనేక మంది నాయకులు స్వాతంత్ర్యం సమరంలో చురుకుగా పాల్గొన్నారని వారు గుర్తు చేశారు. ఇంకా నేటికి ఈ గీతం విద్యార్థులలో దేశభక్తి, జాతీయ చైతన్యాన్ని పెంపొందించడంలో కీలక భూమిక పోషిస్తుందని అధ్యాపకులు అన్నారు.

అనంతరం, దేశ ప్రధానమంత్రి ఈ సందర్భంగా దేశ ప్రజలను ఉద్దేశించి చేసిన ప్రసంగాన్ని విశ్వ విద్యాలయ విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది టివి ద్వారా వీక్షించారు.

## ఫంక్షన్ హాల్లో ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధించండి

### మున్సిపల్ కమిషనర్ హెచ్చరిక

**ప్రజాపక్షం / హుస్నాబాద్ :** పట్టణంలోని గల పలు ఫంక్షన్ హాల్లో నిర్వహిస్తున్న వివాహ, మరియు వివిధ వేడుకల్లో ప్లస్టిక్ గ్లాసులను, విస్తార్లను వెంటనే నిసేదించాలని పట్టణంలోని ఫంక్షన్ హాల్ యజమానులకు కొరారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో ఫంక్షన్ హాల్ యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ మల్లికార్జున్ మాట్లాడుతూ పట్టణంలోని మోప్మా అధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టీల్ బ్యాంకుల నుండి వాడుకోవాలని కొరారు. స్టీల్ వస్తువులను వాడుకోకపోతే నిర్వహకులకు 10వేల జరిమాన విధిస్తామని తెలిపారు. లేదా సాలీడ్‌వేస్టే మేనేజ్మెంట్ రూల్ ప్రకారం 2016 మున్సిపల్ చట్టం 2019 మరియు పర్యావరణ పరిరక్ష ణ చట్టం మ ప్రకారం చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్సిపెక్టర్ బాల ఎల్లం పర్యావరణ అధికారి రవికుమార్, నిర్వాహకులు క్యాస రాములు, లక్ష్మ రెడ్డి, బి రాజయ్య, దేవేందర్‌రెడ్డి, బత్తిని మహెందర్, కనకయ్య, కిష్టయ్య, లు పాల్గోన్నారు.

## జగదేవ్‌పర్‌లో వందేమాతరం గేయాలాపన

**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** జగదేవ్‌పూర్‌లోని ఆర్టీసీ బస్టాండులో వందేమాతరం గీతాలాపన కార్యక్రమం నిర్వహించారు. వందేమాతరం గీతం రచించి 150 సంవత్సరాలు పూర్త్రైన సందర్భంగా శుక్రవారం ఆయా ప్రజా సంఘాలు,పార్టీల ఆధ్వర్యంలో ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల విద్యార్థులు సమూహిక వందేమాతరం గీతాలాపన చేశారు.





## పాఠశాలలో సామూహిక వందేమాతరం గీయాలాపన

**ప్రజాపక్షం/పాపన్నపేట :** మండల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో శుక్రవారం రోజు వందేమాతరం సామూహిక గీతాలాపన కార్యక్రమం నిర్వహించారు. వందేమాతర గీతం రచించి నేటికీ 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈ కార్యక్రమం చేపట్టారు. ఇందులో భాగంగా పాపన్నపేట ఉన్నత పాఠశాలలో తహాసిల్దార్ సతీష్, ఎస్సై శ్రీనివాస్ గౌడ్, శ్రీవిద్య పాఠశాలలో ప్రిన్సిపల్ రవీందర్ గుప్తా లు విద్యార్థులకు వందేమాతర గీతం గొప్పతనాన్ని తమ ప్రసంగాలలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా వందేమాతర గీతం పూర్తి సారాంశాన్ని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పలు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.




## పుస్తె మెట్టెలు అందజేత

**ప్రజాపక్షం/శివ్వంపేట :** మండలంలోని పోతులబొగుడ గ్రామానికి చెందిన కొల్చెల్మ మల్లేశ్ సాలమ్మ దంపతుల కూతురు శిల్ప వివాహానికి శుక్రవారం మాజీ జడ్పీటీసీ పబ్బమహేశ్‌గుప్తా తన సొంతంగా పుస్తెమెట్టెలను అందజేశారు. ఈ సందర్భంగా మహేశ్ గుప్తా మాట్లాడుతూ పేదింటి ఆడపిల్లల పెండ్లిలకు తనవంతు సహకారం తప్పకుండా అందిస్తానని ఆయన అన్నారు. ఎంతో మంది పేద ప్రజలకు నిత్యం సహాయం అందిస్తున్న మాజీ జడ్పీటీసీ పబ్బ మహేశ్‌గుప్తాకు పోతులబొగుడ గ్రామస్థుల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్టు కోఆపరేటీవ్ బ్యాంకు డైరెక్టర్ పత్రాల పెంటా గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ బోనాకుల శరబయ్య, పత్రాల పెంటాగౌడ్, పత్రాల ప్రశాంత్‌గౌడ్, నాగరాజు గౌడ్, రవి, శ్రీకాంత్‌గౌడ్, మైసయ్య, కుశం, స్వామిగౌడ్, బాబు, పోచయ్య, కృష్ణ, బాల్‌నర్సయ్య, శ్రీకాంత్, బాలేశ్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మెరీడియన్‌లో "వందేమాతరం 150 సంవత్సరాల వేడుకలు"

**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్ :** సిద్దిపేట పట్టణ పరిధిలోని మెరీడియన్ పాఠశాలలో విద్యార్థులు వందేమాతం గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శుక్రవారం వినూత్న రీతిలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు జాతీయ జెండా చుట్టూ వలయం ఆకృతిలో కూర్చోని దేశమాతకు తమ గౌరవాన్ని అర్పించారు. సుమారు 1000 మంది ఒకేచోట వందేమాతరం గీతాన్ని ఆలపించారు. పాఠశాల డైరెక్టర్‌లు దేవేందర్ రెడ్డి,రాజా వెంకట్‌రెడ్డిలు మాట్లాడుతూ వందేమాతం గీతం 150 సంవత్సరాలు పూర్తి కావడం భారతదేశ చరిత్రలో గర్వించదగ్గ విషయమని,భారత స్వాతంత్ర ఉద్యమానికి ప్రేరణగా నిలిచిందని తెలిపారు. ప్రతి భారతీయుడు వందేమతర భావాన్ని గుండెల్లో పిలుపునిచ్చారు. విద్యార్థుకు వందేమాతర గీతం చరిత్ర,రచయిత బంకిమ్ చంద్రచటోపాధ్యాయ జీవి త విశేషాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్స్ రాజేందర్‌రెడ్డి,సౌజన్య,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గోన్నారు.



# గిరిజన ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరిస్తాం

## ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి యువరాజ్ మర్మాట్



**ప్రజాపక్షం / సిర్పూర్ టి :** ఉపాధ్యాయుల శ్రేయస్సుకు కృషి చేస్తాను అని ఐటిడిఎ పిఓ యువరాజ్ మర్మాట్ హామీ ఇచ్చారం. శుక్రవారం కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన యువరాజ్ మర్మాట్‌ను గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకురాలు ఆర్. రమాదేవి సన్మానించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ ఉపాధ్యాయుల సంఘం (టిఎస్ టిడబ్ల్యుటియు) ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో గిరిజన ఉపాధ్యాయుల వివిధ సమస్యలపై చర్చించి నాయకులు పిఒకు మెమోరాండం సమర్పించి సిఆర్‌టిల తిరిగి నియామకాలు, రెగ్యులర్ ఉపాధ్యాయుల ఇంక్రిమెంట్ కోతల రద్దు, గిరిజన సంక్షేమ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల బలోపేతం వంటి కీలక అంశాలను ప్రస్తావించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ అధికారి యువరాజ్ మర్మాట్ మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు ఎంతో కృషితో విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దుతున్నారని, వారి శ్రేయస్సు కోసం తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సిఆర్‌టిల సమస్యపై ప్రత్యేకంగా పరిశీలిస్తానని తెలిపారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో తొలగించిన సిఆర్‌టిలను తిరిగి నియమించాలని, పిఎంఆర్‌సి కార్యాలయాలను బలోపేతం చేయాలని, ఎస్‌సిఆర్‌టిల ఎఫ్ భత్యం పెంచాలని టిఎస్‌టిడబ్ల్యుటియు పీజీ హెడ్‌మాస్టర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పూర్కా ఉద్దవ్, ప్రధాన కార్యదర్శి నైతం కృష్ణరావ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మడావి గోపాల్ విజ్ఞప్తి చేశారు. సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు కొట్నాక్ యాదవరావ్, జిల్లా అధ్యక్షుడు వెడ్మ యస్వంత్ రావ్, రాష్ట్ర మహిళా కార్యదర్శి కొట్నాక్ శకుంతల, జిల్లా క్రీడా అధికారి మడావి షేక్, ఏటిడిఓ చిరంజీవి, పూరుషోత్తం, శ్రీనివాస్, ఆత్రం జగ్గెరావ్, మడావి లచ్చు, చాహకటి శ్యాంరావ్, కోడెం రవీందర్ తదితర సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ధర్మోరా గ్రామానికి కవులు

## రచయితలు సాహితీవేత్తల రాక

**ప్రజాపక్షం/మోర్తాడ్:** మోర్తాడ్ మండలంలోని ధర్మవర గ్రామానికి ఈ నెల 9న ప్రముఖ కవులు, రచయితలు విచ్చేస్తున్నారని ప్రముఖ కవి రచయిత డాక్టర్ అంబాల్ల జనార్ధన్, వజ్రోత్సవ అభినందన సమితి నిర్వాహకులు అంబాల్ల శ్రీనివాస్ తెలిపారు. ధర్మోరా గ్రామానికి చెందిన డాక్టర్ అంబాల్ల జనార్ధన్, వజ్రోత్సవ, వివాహ సర్వోత్సవం కార్యక్రమానికి నేటి నిజం దినపత్రిక సంపాదకులు బైస దేవదాసు, ఆచార్య డాక్టర్ పి.గౌరీ శంకర్, రఘు శ్రీ, ప్రముఖ రచయిత కవి పి.చంద్రశేఖర్ ఆజాద్, రామ్కీ ఫౌండేషన్ అధ్యక్షులు ప్రముఖ రచయిత కవి ఎం.వి రామిరెడ్డి, ప్రముఖ కవి వ్యాఖ్యాత విపీ చందన్ రావు విచ్చేస్తున్నారని శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం ఉదయం 11గంటలకు జరిగే అభినందన కార్యక్రమంలో డాక్టర్ అంబాల్ల జనార్ధన్ రచించిన ప్రాణధార, కవితా సంపుటిని బైస దేవదాసు ఆవిష్కరిస్తారని అభినందన సంచికను ఆచార్య డాక్టర్ పి.గౌరీ శంకర్ ఆవిష్కరిస్తారని తెలిపారు. ధర్మోరా గ్రామంలోని రాజరాజేశ్వర, వెంకటేశ్వర మందిర ప్రాంగణంలో జరిగే కార్యక్రమానికి పలువురు సాహితీవేత్తలు పాల్గొంటారని అంబాల్ల శ్రీనివాస్ తెలిపారు.

## వందేమాతరం

## సామూహిక గీతాలాపన

**ప్రజాపక్షం/మోర్తాడ్:** జాతీయ గేయం వందేమాతరం రచించి 150 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్రవారం రోజు మోర్తాడ్ మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో వందేమాతరం సామూహిక గీతాలాపన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలరాజు, మోర్తాడ్ సబ్ ఇన్స్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రాము, పిడి శ్యామ్, పాఠశాల ఉపాధ్యాయ బృందం రవీందర్, దీపిక, అనిత, శకుంతల, పద్మ, భూలక్ష్మి, సాగర్, రమణాచారి, జ్యోతి, రాము, సిఆర్పిలు సాయిరాం, సురేష్ పాల్గొన్నారు.



# 'వందేమాతరం' యావత్ భారతాన్ని ఏకం చేసిన గీతం

## జిల్లా అదనపు కలెక్టర్ పి. చంద్రయ్య



**ప్రజాపక్షం / మంచిర్యాల :** యావత్ భారతాన్ని ఏకం చేసి భారతీయులందరిలో స్వాతంత్ర కాంక్షను రగిలించిన గీతం 'వందేమాతరం' అని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య అన్నారు. 'వందేమాతర' గేయం రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శుక్రవారం మంచిర్యాల జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం ఆవరణలో సామూహిక గీతాలాపన కార్యక్రమం నిర్వహించారు. భారతదేశ స్వాతంత్ర ఉద్యమంలో భాగంగా బంకిం చంద్ర చటర్జీ రచించిన 'వందేమాతర' గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకుందని, స్వాతంత్ర సమరంలో భారతీయులందరినీ ఏకం చేసిందని ఆయన తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ సామూహిక గీతాలాపన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని, జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, అన్ని ప్రభుత్వ స్థానిక సంస్థల ఎయిడెడ్ ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలలలో సామూహిక గీతాలాపన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఎఓ పిన్న రాజేశ్వర్, కలెక్టరేట్ సిబ్బంది, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎరుకల కుటుంబాలకు 5 ఎకరాల భూమి ఇవ్వాలి

## తెలంగాణ ఎరుకల ప్రజాసమితి రాష్ట్ర అధ్యక్షులు కెమసారం తిరుపతి



**ప్రజాపక్షం / శ్రీరాంపూర్ :** తెలంగాణ ఎరుకల ప్రజా సమితి ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక కలెక్టర్ కార్యాలయం ముందు ఒక రోజు దీక్షను ఏర్పాటు చేశారు. ఈ దీక్షకు ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు కెమసారం తిరుపతి విచ్చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా పందుల పెంపకందారులైన ప్రతి ఎరుకల కుటుంబానికి 5 ఎకరాల భూమి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. కార్పొరేషన్ మున్సిపల్ పరిధిలో పందుల చంపడం వల్ల నష్టపోయిన యజమానులకు ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలు కల్పించాలని కోరారు. పందుల పెంపకానికి నూటికి నూరు శాతం సబ్సిడీతో ఫామ్స్ ఏర్పాటు చేయాలని, ప్రత్యేక ఏకలవ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసి 500 కోట్ల బడ్జెట్ కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఎరుకల మహిళకు నెలకు రూ. 2500 లు ఇవ్వాలని, ఇండ్లు లేని ప్రతి కుటుంబానికి 100 గజాల స్థలం ఇచ్చి ఇండ్లు కట్టించాలని డిమాండ్ చేశారు. అలాగే, ప్రత్యేక ఎస్‌టి కమీషన్ ఏర్పాటు చేయాలని, ఎస్‌టి బ్యాక్లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎరుకల ప్రజాసమితి జిల్లా అధ్యక్షులు ఉంద్రాల ఎల్లయ్య, ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు రెవెల్లి ఓదెలు, జిల్లా ప్రధాన కార్యదర్శి జగన్నాథుల మహేష్ పాల్గొన్నారు.

# ఐడిఓసిలో వందేమాతరం సామూహిక గీతాలాపన

**ప్రజాపక్షం/నిజామాబాద్ :** వందేమాతరం జాతీయ గీతాన్ని మహాకవి బంకిమ్ చంద్ర ఛటర్జీ రచించి 150 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భాన్ని పురస్కరించుకుని ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో వందేమాతరం గీతాన్ని సామూహికంగా ఆలపించారు. కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో అన్ని శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది అందరూ స్వచ్ఛందగా పాల్గొని దేశభక్తి భావాన్ని చాటారు. వందేమాతరం గేయంప్రతి పౌరుడిలో దేశభక్తిభావాన్ని పెంపొందిస్తుందని, దేశ చరిత్రలో ఈ గేయం విశేష ప్రాధాన్యత కలిగి ఉందన్నారు. సామూహిక గీతాలాపనలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్‌కుమార్, ట్రేనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావి, కలెక్టరేట్ ఎఓ ప్రశాంత్ అన్ని శాఖల జిల్లా అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



# వందేమాతర గీతానికి 150 ఏళ్లు



**ప్రజాపక్షం / సిర్పూర్ టి :** సిర్పూర్ టౌన్‌లో వందేమాతరం గీత రచనకు నూట యాభై సంవత్సరాలు పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకుని జాతీయ భావోద్వేగం, దేశభక్తి స్ఫూర్తిని ప్రతిబింబిస్తూ సార్వత్రికంగా గీతాన్ని ఆలపించారు. తహసీల్దార్ రహీముదిన్, ఎంపిడిఒ సత్యనారాయణ, మేజర్ గ్రామపంచాయతీ కార్యదర్శి తిరుపతి ఆయా కార్యాలయాలలో అధికారులు, సిబ్బందితో కలిసి సామూహికంగా గీతాన్ని ఆలపించారు. దేశ ఐక్యత, జాతీయ గౌరవం కోసం ప్రతి పౌరుడు తన వంతు బాధ్యతను నిర్వర్తించాల్సిన అవసరం ఉందని తెలిపారు. వందేమాతరం గీతం కేవలం గీతము మాత్రమే కాదని, దేశం పట్ల ప్రేమను, త్యాగాన్ని స్ఫూర్తి పరచే చిహ్నమని పేర్కొన్నారు. కార్యక్రమంలో రెవెన్యూ, ఎంపీడీఓ కార్యాలయం, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## దేశంలో స్ఫూర్తిని నింపిన గీతం వందేమాతరం




**ప్రజాపక్షం/బోధన్:** భారతదేశంలో ప్రతి ఒక్కరిలోనూ స్ఫూర్తిని నింపిన గీతం వందేమాతరం అని బోధన్ మున్సిపల్ కమీషనర్ జాదవ్ కృష్ణ అన్నారు. వందేమాతర గీతం రచించి 150సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శుక్రవారం బోధన్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో వందేమాతర గీతాన్ని ఆలపించారు. మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అర్చకులకు రాజభోగం .. భక్తులకు నరకం

**ప్రజాపక్షం/భీమ్‌గల్ :** భీమ్‌గల్‌లోని ప్రముఖ పుణ్యక్షేత్రం లింబాద్రి గుట్ట మీద సౌకర్యాల లేమి కొట్టొచ్చినట్టు కనిపిస్తుంది. ఉత్సవాలలో భాగంగా భక్తులు సుదూర ప్రాంతాల నుండి స్వామిని దర్శనం కోసం వచ్చి క్షేత్రంలో నిద్ర చేసేందుకు మొక్కులు మొక్కుకుంటారు. అందులో భాగంగా భక్తులు కొందరు ఐదు, మూడు ఒక రోజు వీలును బట్టి క్షేత్రంలో బస చేస్తారు. మూత్రవిసర్జనకు వెళ్లటానికి ఎలాంటి సౌకర్యాలు లేవు. మూత్ర విసర్జనకు వెళ్లాలంటేఅడవిలోకి గుట్టల చాటుకు వెళ్లాల్సిందే. ఆ సమయంలో ఏదైనా జరిగితే బాధ్యులు ఎవరు. ఇదొక మహిళ పరిస్థితి అనుకుంటే పొరపాటు భక్తులందరికి జరుగుతున్న పరిస్థితి. చెప్పుకోలేని దుస్థితి ఉంది. కానీ ఏటా ఉత్సవాలకు వచ్చే బ్రాహ్మణ (అర్చక) కుటుంబాల వారికి మాత్రం క్షేత్రంపై ఉండేందుకు బస, బాత్‌రూమ్‌లు, వంటగదులు ఏర్పాటు చేసుకున్నారు. అర్చకుల కుటుంబాలకు చూపిస్తున్న శ్రద్ధ సామాన్యుల విషయంలో ఎందుకు చూపడం లేదనే ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

## వందేమాతరం గీతం ప్రాధాన్యతను చాటి చెప్పేందుకే సామూహిక గీతాలాపన

**ప్రజాపక్షం/ఎడపల్లి:** వందేమాతరం గీతం ప్రాధాన్యతను చాటి చెప్పేందుకు సామూహిక గీతాలాపన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని ఎడపల్లి తహసీల్దార్ దత్తాత్రి అన్నారు. మహాకవి బంకిమ్ చంద్ర ఛటర్జీ వందేమాతరం జాతీయ గీతాన్ని రచించి 150సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్రవారం ఎడపల్లి తహసీల్దార్ కార్యాలయం వద్ద రెవెన్యూ, ప్రభుత్వ ఉద్యోగులతో కలిసి కలెక్టర్ వందేమాతరం గీతాన్ని సామూహిక గానం చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ.. ప్రతి పౌరుడిలో దేశభక్తి భావాన్ని మరింతగా పెంపొందించేందుకు ఈ గీతం ఎంతగానో దోహదపడుతుందని, వందేమాతరం సామూహిక గీతాలాపన కార్యక్రమాన్ని మండల వ్యాప్తంగా చేపట్టడం జరిగిందని తెలిపారు.